
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police
station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 248 విశాఖపట్నం, 18 జూలై 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు



భోపాల్: వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నుంచి దిల్లీ వెళ్తున్న ఈ రైల్లో మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. అధికారులు అప్రమత్తమవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

రాణి కమలాపతి - హజ్రత్ నిజాముద్దీన్ వందే భారత్ రైలు సోమవారం తెల్లవారుజామున 5.40 గంటల ప్రాంతంలో భోపాల్ నుంచి బయల్దేరింది. ఉదయం 6.45 గంటల ప్రాంతంలో సీ-12 బోగీ చక్రాల్లో నుంచి పొగలు రావడాన్ని రైల్వే సిబ్బంది గుర్తించారు. వెంటనే రైలును విదిశ జిల్లాలోని కుర్వాయ్ - కేథోరా స్టేషన్ల మధ్య నిలిపివేసి తనిఖీ చేయగా.. బ్యాటరీ బాక్సుల్లో మంటలు చెలరేగినట్లు తెలిసింది. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది వెంటనే ప్రయాణికులను దించేశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని రైల్వే అధికారులు వెల్లడించారు. మంటలు బ్యాటరీ బాక్స్‌కు మాత్రమే పరిమితమయ్యాయని.. వాటిని పూర్తిగా అదుపు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రైల్వే సిబ్బంది రైలుకు మరమ్మతులు చేస్తున్నారని పేర్కొన్నారు. సాంకేతిక తనిఖీలు పూర్తి చేసిన అనంతరం రైలు దిల్లీ బయల్దేరుతుందని చెప్పారు. ఘటన సమయంలో సీ-12 బోగీలో 36 మంది ప్రయాణికులున్నారు. మధ్యప్రదేశ్‌లో అందుబాటులోకి వచ్చిన మొదటి వందే భారత్ రైలు ఇదే. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ దీన్ని ప్రారంభించారు.

## బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం ఉదయం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ విశాఖ పట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో బీజేపీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పి వి వి ప్రసాదరావు పట్నాయక్ అధ్యక్షతన బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ ఇన్చార్జి పాలకపాటి రవి రాజు, బీజేపీ విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి పుట్టా గంగయ్య విచ్చేసారు.

ఈ సందర్భంగా బీజేపీ విశాఖపట్నం పార్లమెంటు జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ ప్రతి మండలంలో కిసాన్ మోర్చా కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి తోడ్పడాలని తెలుపుతూ, "వ్యవసాయం దండగా! కాదు కాదు పండగ" అనే నినాదాన్ని గట్టిగా వక్కాణించారు. మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలియజేశారు.

ఉత్తరాంధ్ర జోన్ ఇన్చార్జి పాలకపాటి రవిరాజు మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు కన్వీనర్లను నియమించుకుని కిసాన్ మోర్చా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో అభివృద్ధి చేయాలన్నారు.

జిల్లా ఇన్చార్జ్

(మిగతా 2లో)

## ఈ నెల 21న ఎంప్లాయీ గ్రీవెన్స్ డే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఈనెల 21వ తేదీన జరుగు ఎంప్లాయి గ్రీవెన్స్ డే కార్యక్రమ సమయ మార్పు చేసినట్లు జిల్లా కలెక్టరేట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఉదయం గం.9 గంటల నుంచి గం. 10.30 వరకు నిర్వహిస్తారని తెలిపారు. గతంలో పేర్కొన్న సమయ మార్పును ఉద్యోగులు గమనించగలరని కోరారు. ఈ గ్రీవెన్స్ నందు ఉద్యోగులు వ్యక్తిగత ఫిర్యాదులతో సహా ఏ రకమైన వ్యక్తిగత ఫిర్యాదులనైనా జిల్లా కలెక్టర్లు/ హెచ్ఓడిలకు సమర్పించవచ్చు.

అన్ని ఫిర్యాదులు JKC (జగనన్నకు చెబుదాం) పోర్టల్లో ప్రత్యేక IDలతో నమోదు చేయబడతాయి.

ప్రత్యేక IDలను ఉపయోగించడం ద్వారా ఫిర్యాదుల స్థితిని ట్రాక్ చేసే సదుపాయం ఉంటుంది.

కార్యదర్శులు /

(మిగతా 2లో)

## 10 వేలు విరాళం ఇస్తే.. వీఐపీ దర్శనం.. శ్రీవాణి ట్రస్టుకు 5 ఏళ్లలో రూ. 880 కోట్ల లభ్యం



తిరుమల తిరుపతి క్షేత్రంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలని ప్రతి హిందువు కోరుకుంటారు. స్వామివారి దర్శనం సర్వదర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనం వంటి అనేక రకాల దర్శనాలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానంకి చెందిన శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణం ట్రస్ట్ (శ్రీవాణి ట్రస్ట్) భక్తుల కోసం వీఐపీ దర్శనాన్ని కల్పిస్తోంది. ఈ దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు రూ. 10,000 విరాళం సమర్పించాల్సి ఉంటుంది. ఈ దర్శనం చేసుకునే భక్తులు ఎక్కువ సేపు క్యూ లైన్ లో వేచి చూడాల్సిన అవసరం లేదు. అంతేకాదు స్వామివారిని అతి దగ్గరగా దర్శించకునే వీలుకల్పిస్తుంది టీటీడీ. ఈ దర్శనంతో భక్తుల నుంచి గత ఐదేళ్లలో రూ.880 కోట్లు స్వీకరించినట్లు టీటీడీ పేర్కొంది. అంతేకాదు శ్రీవాణి ట్రస్టుకు

(మిగతా 2లో)

## వెయ్యి కోట్లకు పైగా విలువచేసే శాంతి ఆశ్రమం భూములను కబ్జాల నుంచి కాపాడాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శాంతి ఆశ్రమం భూములు కబ్జాలను తొలగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ లకు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వినతిపత్రం అందించి ఫిర్యాదు చేశారు.

విశాఖ బీచ్ రోడ్ లో జాలరి పేట సముద్రతీరంలో ఉన్న 15 ఎకరాలకు పైగా శాంతి ఆశ్రమం భూములు, ప్రభుత్వ భూములు, యూ ఎల్ సీ భూములు కబ్జాలు ఆక్రమణలకు గురయ్యాయి. తప్పుడు డాక్యుమెంట్లతో ఈ భూములను కబ్జా చేసి లక్షల రూపాయలకు అద్దెలకిస్తున్నారు. వాల్తేరు సర్వేనెంబర్ 51, 52, 54 పరిధిలోకి వచ్చే ఈ భూముల్లో డ్రైవింగ్ రెస్టారెంట్లు, షెడ్లు, ప్రైవేటు వాహనాల పార్కింగ్, క్రికెట్ కోచింగ్ షెడ్లు, జిమ్, ఆటోమొబైల్ షెడ్లు , పెట్రోలు బంక్ వంటి వాటికి అద్దెలకు ఇచ్చారు. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న అజయ్ కల్లాం కు చెందిన బినామీ ఆస్తి కూడా ఆశ్రమం గేటు ఎదురుగా ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖకు చెందిన ఇందులోని భూమిని తర్వాత ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేశారు. పర్యాటకశాఖ భవనాన్ని కబ్జా చేశారు. తాజాగా ఈ భూముల్లో షెడ్ లు నిర్మించి అమ్మకాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం, మహావిశాఖ నగరపాలక సంస్థ అధికారులు తక్షణమే స్పందించి వెయ్యి కోట్లకు పైగా విలువైన ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

గతంలో శాంతి ఆశ్రమం యోగా టీచర్ గా పని చేసిన బాబ్జి అనే వ్యక్తి మెడిసినల్ ప్లాంట్స్ పెంపకం కోసం అప్పట్లో ఖాళీగా వున్న ఈ భూములను తను చెప్పు చేతల్లోకి తీసుకున్నారు. తరువాత రాజకీయ పలుకుబడి తప్పుడు డాక్యుమెంట్లతో ఈ ప్రభుత్వ భూములను హస్తగతం చేసుకొని ఆయన కుమారులు గౌతమ్, సిద్ధార్థ ల ద్వారా లీజులకు ఇస్తున్నారు. ఈ లీజులన్నీ అక్రమమే. ఈ లీజులకు ఒప్పందాలు ఉండవు. చట్టబద్ధమైన చెల్లింపులు ఉండవు. ప్రైవేటు వ్యక్తుల లంచాలకు లొంగిపోయి విద్యుత్ శాఖ అధికారులు అక్రమ నిర్మాణాలకు విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నారు నగర పాలక సంస్థ అధికారులు పన్నులు వేస్తున్నారు. కోస్తా నియంత్రణ మండలి నిబంధనలను ఉల్లంఘించి ఇక్కడ కాంక్రీట్ కట్టడాలను నిర్మిస్తున్నారు. అక్రమంగా బోర్లు వేస్తున్నారు . సంబంధిత శాఖల అధికారులు ఎవరు నగరం నడిబొడ్డున జరుగుతున్న ఇంత పెద్ద ఆక్రమణ గురించి స్పందించకపోవడం విడ్డూరం. విశాఖ నగర అభివృద్ధికి ఇది అత్యంత విలువైనదీ స్థలం. మత్స్యకారుల నగరంగా పేరున్న విశాఖ నగరంలో వారికి సంబంధించిన అధునాతన మార్కెట్ , ప్రొసెసింగ్ సెంటర్ లో అవసరం ఉంది., ఎంవిపి రైతు బజార్ వెనక స్థలాన్ని అప్పట్లో వారికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని

(మిగతా 2లో)

## ఏపీపై అల్పపీడన ప్రభావం



ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్ప పీడనం ఏర్పడింది. ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్ పరిసరాల్లో ఇది ఉంది. ఈ ప్రభావంతో కోస్తాలో అక్కడక్కడా వర్షాలు కురిశాయి. రాబోయే 24 గంటల్లో కోస్తాలో పలుచోట్ల, సీమలో చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 18వ తేదీ నుంచి ఉత్తరకోస్తా, 1వ తేదీ నుంచి కోస్తాలోని మిగిలిన ప్రాంతాల్లో వానలు పెరగనున్నాయని అంచనా వేస్తోంది.

ఈనెల 18న ఉపరితల ఆవర్తనం ఏర్పడనుందని.. అది అల్పపీడనంగా మారేందుకు అవకాశాలున్నాయని వాతావరణశాఖ చెప్పింది. ఉత్తర, దక్షిణ కోస్తాల్లో కొన్నిచోట్ల, రాయలసీమలో సోమవారం అక్కడక్కడా వానలు కురుస్తాయంది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. మిగిలిన జిల్లాల్లో జల్లులు పడతాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సంస్థ వెల్లడించింది.

జులై 18వ తేదీ నుంచి 20వ తేదీవరకు కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. జులై 16 నుంచి 20వ తేదీ వరకు కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని, 17 నుంచి 20వ తేదీ వరకు తెలంగాణలో

(మిగతా 2లో)

## ఐపీ వ్యాపారి ఇంటి స్వాధీనంలో ఉద్రిక్తత



నర్సరావుపేటలో ఐపి పెట్టిన వ్యాపారి ఇంటిని స్వాధీనం చేసుకునే క్రమంలో వైసిపి, టిడిపి నేతల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. కార్యకర్తలతో మొదలైన గొడవ నేతలు రంగంలోకి దిగే వరకూ వెళ్ళింది. ఇరు వర్గాలు రాళ్ళు రువ్వుకోవటం, భౌతిక దాడులకు దిగటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. రెండు పార్టీల నేతలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెలితే నర్సరావుపేట పట్టణానికి చెందిన భార్గవ్, గిరి అన్నదమ్ములు. వీరిద్దరూ కలిసి పట్టణంలో ఒక సెలూన్ షాపు నిర్వహిస్తున్నారు. వ్యాపారాభివృద్ధిలో భాగంగా పలువురి వద్ద అప్పులు తీసుకున్నారు. మూడు కోట్ల రూపాయల వరకూ అప్పులు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే వ్యాపారంలో నష్టం రావటంతో వీరు ఐపి పెట్టారు. ఐపి పెట్టడంతో పాటు ఒకరు లండన్‌లో ఉండగా మరొకరు పట్టణం విడిచి వెళ్ళిపోయారు. అయితే వీరికి కోటప్పకొండ రోడ్డులోని అమరావతి హైట్స్ లో ఒక ఇల్లు ఉంది. దీని విలువ 70 లక్షలు వరకూ ఉంటుంది. దీంతో అప్పులు ఇచ్చిన వారు కన్ను ఆ ఇంటిపై పడింది. అప్పులిచ్చిన వారిలో టిడిపి, వైసిపి నేతలిద్దరున్నారు. అమరావతి హైట్స్ లోనే నివాసం ఉండే టిడిపి నేత సుబ్బారావు, గిరి ఇంటిని స్వాధీనం చేసుకున్నాడు. ఈ విషయం పట్టణమంతా పాకిపోయింది. అటు వైసిపి నేతలు కూడా ఇంటిని స్వాధినం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారనే సమాచారం అందుకున్న సుబ్బారావు వైసిపి ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు ఇతర నేతలపై విరుచుకుపడ్డారు. దీంతో వైసిపి నేతలు నిన్న సాయంత్రం ఆ ఇంటిని స్వాధీనం చేసుకునేందుకు బాధితులతో కలిసి వెళ్ళారు. అక్కడికి సుబ్బారావు కూడా వచ్చారు. వైసిపి నేతల్ని చూసిన సుబ్బారావు టిడిపి నేతల్ని ఆ ఇంటి వద్దకు పిలిపించారు.

ఇరు వర్గాలు భారీగా మోహరించడంతో ఘర్షణ చోటుచేసుకుంది. ఒకరిపై మరొకరు భౌతిక దాడులకు దిగటం, రాళ్ళు రువ్వుకోవటం,

(మిగతా 2లో)

## చంద్రయాన్ 3 కక్ష్యను మార్చిన ఇస్రో..



భారత అంతరిక్ష సంస్థ ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా చంద్రయాన్ 3 ప్రయోగం చేపట్టింది. గత శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల 35 నిమిషాలకు తిరుపతి జిల్లా శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి చంద్రయాన్ 3 ను ప్రయోగించారు. ఈ చంద్రయాన్3 సంబంధించి ల్యాండర్ ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధృవంపై దిగనుంది. చంద్రయాన్ 3 భూమి చుట్టూ ఉన్న 170X 36 వేల 500 కిలోమీటర్ల దీర్ఘవృత్తాకార కక్ష్యలో రాకెట్ ప్రవేశపెట్టారు.

సోమవారం పేలోడ్‌ను మండించి రెండోసారి కక్ష్య మార్పిడి చేశారు. చంద్రయాన్-3 ప్రస్తుతం 41,603 కి.మీ. x 226 కి.మీ. కక్ష్యలో భ్రమిస్తుంది. ఇలా ఇది 24 రోజుల పాటు భూమి చుట్టూ తిరుగుతూ క్రమంగా దూరంగా వెళ్తుతుంది. ఆ తర్వాత చంద్రుడి గురుత్వాకర్షణ క్షేత్రంలోకి వెళ్తోంది. చంద్రుడి గురుత్వాకర్షణ క్షేత్రంలోకి వెళ్లాక.. లూనార్ ఆర్బిట్ ఇన్సర్షన్ ప్రక్రియ ప్రారంభిస్తారు. ఆ తర్వాత చంద్రయాన్ వేగాన్ని తగ్గిస్తారు.

దీంతో చంద్రయాన్ 3 ని చంద్రుడి గురుత్వ ఆకర్షణ శక్తి ఆకర్షిస్తుంది. ఆ తర్వాత చంద్రుడి కక్ష్యలో కొద్ది రోజుల పాటు తిరుగుతుంది.ఆగస్టు 23న ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్, రోవర్‌తో కూడిన మాడ్యూల్ విడిపోయి.. చంద్రుడి ఉపరితలం వైపు వెళ్తుంది. ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధృవంలో దిగుతుంది. అప్పుడు ల్యాండర్ నుంచి రోవర్ బయటకు వస్తుంది. ఇది చంద్రుడి ఉపరితలంపై పలు పరిశోధనలు చేయనుంది.

ల్యాండర్ నుంచి రోవర్ బయటకు వచ్చి చంద్రుడిపై దిగనుంది. చంద్రుని ఉపరితలంపై రోవర్ కేవలం డేటాను సేకరించడం కాకుండా.. ప్రజ్ఞాన్ అని పిలువబడే రోవర్ వెనుక చక్రాలు ISRO, జాతీయ చిహ్నం గుర్తులను చంద్రుడి ఉపరితలం ముద్రిస్తాయి. ఇస్రో చంద్రయాన్ 3 ప్రాజెక్టును రూ.615 కోట్లతో చేపట్టింది. చంద్రయాన్ 3 ప్రయోగం సక్సెస్ అయితే చంద్రుడి పైకి రోవర్లు పంపిన రష్యా, యూఎస్, చైనా సరసన భారత్ నిలవనుంది.

## (మొదటి పేజీ తరువాయిలు)

### బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశం

పుట్టా గంగయ్య మాట్లాడుతూ రైతులు పండించినటువంటి పంటను దళారులకు అమ్మకుండా స్వయంగా వారే అమ్ముకునేలా చేస్తే రైతుకు గిట్టుబాటు ధర వస్తుందని అన్నారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలకు రసాయనాలు వాడటం వలన భూమి నిస్సారం అవుతుందని, అలా కాకుండా ఆర్గానిక్ పంటలు పండించినచో భూమి సారవంతమై పంటలకు అధిక దిగుబడి వస్తుంది అని అన్నారు.

ఈ సమావేశానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు,బీజేపీ జిల్లా ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చిరికి సత్యనారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు లెంక శ్రీరామ్ కనకల పాపారావు,ఉపాధ్యక్షులు పి.వి. కృష్ణారావు,సారిక ప్రకాష్,గోకాడ మహేష్ నాయుడు,ఎస్.వి.సి.హెచ్. రాజు,కార్యదర్శులు కే.పేర్రాజు,బుత్తలరాజు,పాసి అప్పలనాయుడు, ట్రెజరర్ కే.సీతారామస్వామి,సోషల్ మీడియా కన్వీనర్ వి. పురుషోత్తమరావు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

### ఈ నెల 21న ఎంప్లాయీ గ్రీవెన్స్ డే

హెచ్ఓడిలు అన్ని రకాల ఫిర్యాదుల పరిష్కారానికి కాల వ్యవధిని నిర్ణయిస్తారు.

కలెక్టర్లు / హెచ్ఓడి లు ప్రతివారం స్వీకరించిన ఫిర్యాదుల ఎటిఆర్లను స్థిరంగా సమీక్షిస్తారు.

ఈ నేపథ్యంలో ఉద్యోగుల నుండి వ్యక్తిగత ఫిర్యాదులను స్వీకరించేందుకు విశాఖపట్నంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో తేది.21.07.2023న (3వ శుక్రవారం) ఉదయం 9:00 గంటలకు ఎంప్లాయీస్ గ్రీవెన్స్ డేను నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

కావున, ఉద్యోగులు వ్యక్తిగత ఫిర్యాదులతో సహా ఏ రకమైన వ్యక్తిగత ఫిర్యాదులనైనా ఉద్యోగుల ఫిర్యాదుల రోజు అనగా తేది.21.07.2023న (3వ శుక్రవారం) ఉదయం 9:00 గంటలకు జిల్లా కలెక్టర్లు/హెచ్ఓడిలకు సమర్పించవచ్చు.

### 10 వేలు విరాళం ఇస్తే.. వీఐపీ దర్శనం.. శ్రీవాణి ట్రస్టుకు 5 ఏళ్లలో రూ. 880 కోట్ల లభ్యం

రూ.10,000 (ఒక వ్యక్తి) విరాళంగా ఇచ్చిన భక్తుడికి ఒకసారి వీఐపీ దర్శనం కల్పించడం ద్వారా మధ్య దళారుల సమస్యను అరికట్టామని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. ఈ దర్శనం ద్వారా ట్రస్టుకు సుమారు రూ.880 కోట్లు వచ్చినట్లు తెలిపారు.

శ్రీవాణి ట్రస్ట్ అంటే ఏమిటి? శ్రీ వాణి ట్రస్ట్ వాస్తవానికి 2018లో ప్రారంభించబడింది. శ్రీవాణి ట్రస్ట్ భారతదేశం అంతటా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలను నిర్మించడం, నిర్వహించడం.. ఆచారాలు, విధులు, పండుగలను నిర్వహించడానికి సౌకర్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాదు ఆలయ గోపురాన్ని పునరుద్ధరించడం, రక్షించడం, పరిరక్షించడం, నిర్వహించడం వంటి ఇతర కార్యక్రమాలకు కూడా ఉపయోగపడుతుంది. 2019 నుంచి శ్రీవాణి ట్రస్టు ద్వారా 9 లక్షల మంది భక్తులు దర్శనం పొందారని రెడ్డి తెలిపారు.

### వెయ్యి కోట్లకు పైగా విలువచేసే శాంతి ఆశ్రమం భూములను కబ్జాల నుంచి కాపాడాలి

తుంగలోపు తొక్కి లూ లూ మాల్ కు ప్రత్యామ్నాయంగా దాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు. కార్యనిర్వాహక రాజధాని ని విశాఖకు తరలిస్తున్న సమయంలో శాంతి ఆశ్రమం పేరిట కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని మత్స్యకారుల సంక్షేమం కోసం అధునాతన ఫిష్ మార్కెట్ ప్రోసెసింగ్ సెంటర్లను నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ముఖ్వలవానిపాలెం, వాసువారిపాలెం, శివ గణేష్ నగర్ జాలరి ఎండాడ, పెద్ద జాలరి పేటలో వెయ్యి మందికి పైగా సాంప్రదాయ మత్స్యకార వ్యాపారులు ఉన్నారు. వీరందరికీ ఇది అనువైన స్థలం. ప్రభుత్వం వెంటనే సమగ్ర సర్వే జరిపి అక్రమాలు, కబ్జాలను తొలగించి మత్స్యకారుల సంక్షేమానికి స్థలాన్ని వినియోగించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. శాంతి ఆశ్రమానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాలు కూడా అధికార పార్టీ నాయకులు అండదండలతో కబ్జాకు గురవుతున్నాయి వాటిపై దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాం.

### ఏపీపై అల్పపీడన ప్రభావం

అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని, జులై 16 నుంచి 17 వరకు రాష్ట్రంలోలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేస్తోంది. తెలంగాణపై ఆవర్తనం ప్రభావం కనిపిస్తోందని తెలిపింది.

### ఐపీ వ్యాపారి ఇంటి స్వాధీనంలో ఉద్రిక్తత

వాహనాలు ధ్వంసం చేసుకోవటం జరిగింది. పోలీసులు ఇరు వర్గాలను అక్కడ చెదరగొట్టి 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. తిరిగి ఘర్షణలు తలెత్తకుండా ఆ ఇంటి వద్ద పికెటింగ్ ఏర్పాటు చేశారు. అయితే వైసిపి ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు టిడిపి ఇంఛార్జి అరవింద్ బాబు కూడా ఆ ఇంటి వద్దకు వెళ్ళడంతో వివాదం పెద్దదైంది. వీరిద్దరూ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. టిడిపి నే సుబ్బారావు ఇంటి ఆక్రమించుకుంటే బాదితులు ప్రశ్నించడానికి వెళ్ళారని వారిపై టిడిపి నేతలు దాడి చేశారని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆరోపించారు. ఇంఛార్జి స్థాయిలో ఉన్న అరవింద్ బాబు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాల్సిన వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు

# పిల్లనిచ్చిన మామనే కడతేర్చిన అల్లుడు



ఆర్థిక సంబంధాలు.. మానవ సంబంధాలను ఛిద్రం చేస్తున్నాయి.. మగ పిల్లల వారసత్వం లేనివారు ఇంటి అల్లుళ్లనే కొడుకులుగా భావిస్తుంటారు. ఆ అల్లుడే.. డబ్బు పంపకంలో తేడా రావడంతో తనకు పిల్లను ఇచ్చిన మామనే దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లాలో జరిగింది.. వివరాల్లోకి వెళితే.. నల్లగొండ జిల్లా పెద్ద అడిచర్లపల్లి మండలం పోల్కంపల్లికి చెందిన చినమారయ్య, మంగమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె వెంకటమ్మను పీఏ పల్లి మండలం గణపురం, చిన్న కుమార్తె లక్ష్మమ్మలను గుర్రంపోడు మండలం తెరాటి గూడెంకు ఇచ్చి పెళ్లి చేశారు. తనకున్న భూమిలో చిన్న మారయ్య మూడున్నర ఎకరాల చొప్పున ఇద్దరు కుమార్తెలకు పంచి ఇచ్చాడు. ఇంకా తన వద్ద మిగిలి ఉన్న 1.13 గుంటల భూమిని ఇటీవల విక్రయించగా మారయ్యకు 35 లక్షల రూపాయలు వచ్చాయి. ఇందులో ఆర్థికంగా చితికిపోయిన పెద్ద కూతురు వెంకటమ్మకు 10 లక్షల రూపాయలు, చిన్న కూతురు లక్ష్మమ్మకు 8 లక్షల రూపాయలు ఇచ్చాడు. డబ్బు పంపకంలో పెద్దల్లుడికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడంటూ.. చిన్నల్లుడు నారాయణ ఆగ్రహంతో ఊగిపోయాడు. పోల్కంపల్లికి నారాయణ వచ్చి అత్తతో గొడవపడ్డాడు. మేకలను మేపడానికి వెళ్ళిన పొలం వద్దకు వెళ్లి మామ మారయ్యతో తనకు ఎందుకు తక్కువ డబ్బులు ఇచ్చారంటూ ప్రశ్నించాడు.

దీంతో ఇద్దరు మధ్య వాగ్వివాదం, ఘర్షణ చోటు చేసుకుంది. ఆగ్రహంతో ఊగిపోయిన నారాయణ పక్కనే ఉన్న బండరాయితో మామ చిన్న మారయ్య తలపై మోది చంపాడు. మారయ్య సాయంత్రం ఇంటికి రాకపోయేసరికి ఆందోళన చెందిన మృతుడు భార్య మంగమ్మ వెతకగా పొలంలో విగతాజీవిగా పడి ఉన్నాడు. మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, డబ్బు పంపకంలో తేడా రావడమే హత్యకు కారణమని పోలీసులు చెబుతున్నారు.

# స్పందన అర్జీలు సకాలంలో పరిష్కారం చూపాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేసి స్పందన కార్యక్రమంపై బలమైన నమ్మకాన్ని అర్జీదారులకు కలుగ చేయాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అన్నారు.సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఝాన్సీ , డిఆర్ఓ వెంకట రమణ, పీ డి డి అర్ డి ఎ లక్ష్మి పతి, డ్వామా పీడీ సందీప్ కుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. స్పందన కింద అందిన అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంపై నమ్మకాన్ని కలిగేలా అర్జీలు పరిష్కారంలో పెండింగ్ లేకుండా ఏప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. పని తీరులో నిర్లక్ష్యం కనపరచిన, కాలయాపన చేయడం, అవకతవకలకు పాల్పడినట్టు తన దృష్టి కి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం రాకపోయినా, నిర్దేశించిన గడువులోగా ఇవ్వకపోయినా సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అందిన దరఖాస్తులకు నిర్ణీత గడువు, రీఓపెన్ దరఖాస్తులు తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు.స్పందన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. నిర్ణీత గడువు దాటి ఏ ఒక్క అర్జీ పరిష్కారం కాకుండా ఉండకూడదన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖల జిల్లా, డివిజనల్ అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. వివిధ సమస్యల పై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 289 అర్జీలు వచ్చాయి.

ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన బీసీ నేతలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బాపట్ల జిల్లా ఉప్పల వారి పాలెం లో బిసి బిడ్డ అమర్ నాథ్ గౌడ్ ను అధికారపార్టీ రౌడీ మూకలు అత్యంత పాశ వికంగా పెట్రోల్ పోసి కాల్చి చంపిన బాధిత కుటుంబానికి నెల రోజుల్లో న్యాయం చేస్తామని చెప్పి ఈరోజుకి కూడా ప్రభుత్వం నిందితుల్ని పై చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని టిడిపిరాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు . సోమవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను వేధింపులకు గురి చేస్తున్నారు దౌర్జన్యాలు హత్యలతో బీసీలు రాష్ట్రంలో బ్రతకాలంటే భయపడే పరిస్థితి సృష్టిస్తున్నారనీ శ్రీనివాస రావు అన్నారు. అమర్ నాథ్ గౌడ ఘటనలో నిందితులకు రక్షణ కల్పించేలా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు ప్రభుత్వం తక్షణమే ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు శిక్ష విధించి అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని బీసీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమం బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజల లక్ష్మణరావు , రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి దాడి ముసలి అప్పారావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు, ఏపీఎం సత్యనారాయణ, ఆడారి జగన్నాథరావు, కుక్కిలి జగన్, భువనేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసిలో "జగనన్నకు చెబుదాం"కు 80 వినతులు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో రెండవ జోన్ కు 12, మూడవ జోన్ కు 14, నాల్గవ జోన్ కు 09, ఐదవ జోన్ కు 11, ఆరవ జోను కు 09, ఏడవ జోనుకు 02, ఎనిమిదవ జోన్ కు 07, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 16 ఫిర్యాదులు, మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ నకు 05, రెవెన్యూ కు 09, ప్రజారోగ్యానికి 08, టౌన్ ప్లానింగ్ కు 34, ఇంజినీరింగ్ కు 19, హార్టికల్చర్ కు 01, యుసిడికి 04 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదు లను 03 రోజులలో పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో తరువాత వారం వచ్చే "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసి రావు, ప్రధాని ఇంజనీరు రవికృష్ణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, పట్టణ ప్రణాళికాధికారి సునీత, కార్యదర్శి నల్లనయ్య, డిసి (రెవెన్యు) ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ. మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పర్యవేక్షక ఇంజినీర్లు కె.వి.ఎన్.రవి, వేణుగోపాలరావు, కృష్ణారావు, గోవిందరావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, ఇతర జివిఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

మంగళవారం 18-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం

తిథి : శు. పాడ్యమి రా. 11.33
నక్షత్రం : పుష్యమి పూర్తి
వర్జ్యం : ప. 01.22 ల 03.08

### కేజే పురం మోదకొండమ్మని దర్శించుకున్న ఎం.వి.ఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాడుగుల మండలంలో కె జె పురం గ్రామదేవత మోదకొండమ్మ తల్లి జాతరకు ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు ఆదివారం ఎం వి ఆర్, అయన కుమారుడు సతీష్ గ్రామానికి విచ్చేసారు.విచ్చేసిన వారికి గ్రామ ప్రజలు, యూత్, ఆలయకమిటీ ఘనంగా స్వాగతం పలికి పుష్ప గుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారు . గ్రామం లో సాంస్కృతిక కార్యక్రమానికి విరాళం అందించారు. తమ ఆహ్వానం మేరకు విచ్చేసినందుకు రెడ్ బుల్ యూత్, ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు ఎం వి ఆర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

### 95వ వార్డులో 25 వీధి కుక్కలు పట్టివేత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలు అధికమై మనుషులపై దాడి చేస్తున్న దృశ్య నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తక్షణం చర్యలు చేపట్టాలని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ లను సోమవారం ఆదేశించారు. అదనపు కమిషనర్ ఆదేశాల ప్రకారం జివిఎంసి వెటర్నరీ విభాగపు అధికారి డాక్టర్ కిషోర్ నేతృత్వంలో ఆదివారం ఎనిమిదవ జోన్ 95వ వార్డు పరిధిలోని పోర్లు పాలెం లో చీపురుపల్లి రుత్విక్ అనే బాలుడు ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేసి గాయపరిచిన బాలుడిని పరామర్శించి యాంటీ రాబిస్ వాక్సినేషన్ వేయించడం జరిగింది. ప్రస్తుతం ఆ బాలుని ఆరోగ్యం నిలకడగా ఉందని, 95వ వార్డులో 25 వీధి కుక్కలను పట్టుకొని ఆపరేషన్ కొరకు పంపించడం జరిగిందని వెటర్నరీ డాక్టర్ కిషోర్ తెలియజేశారు. అలాగే మేయర్ గారి ఆదేశాల మేరకు ప్రతిరోజు సుమారు 100 వీధి కుక్కలకు ఇసుకతోట, గోపాలపట్నం, గాంధీ గ్రామం, నరవ, చిన గదిలి, జడ్జి కోర్టు తదితర ప్రాంతాలలో ఉన్న హాస్పిటల్లో కుక్కలకు ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు.

### స్కూల్ పిల్లలకు ప్రమాదంగా మారిన గెడ్డ వాల్



**పిఠాపురం కోలనీ, (విశాఖ సమాచారమ్):** 22 వార్డు పీతలవాని పాలెం శ్రీకృష్ణ స్కూల్ ముందున్న గడ్డ వాలు అనేది శిథిలమైపోయి ప్రమాదకరంగా ఉంది పిల్లలకు ఇది ఎప్పటికైనా ప్రమాదకరమే వర్షాకాలం వచ్చిందంటే ఎగువ నుంచి వచ్చిన వర్షపు నీరు అలాగే మురికినీరు అనేది చాలా అధికంగా రావడం వల్ల శ్రీకృష్ణ స్కూల్లో చదివే పిల్లలు అదే రోడ్లో పిల్లలు తిరగడం ఆడుకోవడం జరుగుతుంది బయట ఆడుకోవడం వలన ఆ సమయంలో పిల్లలు ఆడుతూ పొరపాటున ఆ గడ్డలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఇలా జరిగితే చాలా ప్రమాదకరంగా ఇబ్బందులు ఎదురవుతాయి అందుకని శ్రీకృష్ణ స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా బాధ్యతలు తీసుకొని 22 వార్డు కార్పొరేటర్ తోను సచివాలయం సిబ్బందితో ని త్వరగా మాట్లాడి ఈ సమస్యను ఎంత త్వరగా అయితే అంత త్వరగా పరిష్కరించాలని కోరారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 18-07-2023


## తెలుగు భాష దుస్థితి

తెలుగు మాట్లాడమే కాదు. రాయడం కూడా చాలామంది మరచిపోయారు.

ఇంగ్లీషు బ్రతకటానికే. కానీ నిజ జీవితంలో తెలుగు వాడక తప్పదు.

అయినను చాలామంది చిన్నప్పుడు నాన్నను డబ్బు పంపమని తెలుగులో వ్రాసిన వారు ఈరోజు తెలుగు రాయడానికి గొప్ప కష్టపడి పోతున్నారు.

ఇది చాలా విచారకరం.

మన మాతృ భాషలో ఖచ్చితంగా వెలిబుచ్చే మన భావాలను ఇతర భాషల్లో చెప్పలేము.

తెలుగును ఇంగ్లీషులో వ్రాసిన వారి వ్యక్తీకరణలో రెండు అర్థాలు వచ్చి చదివిన వారికి చిరాకు పుడుతున్నది.

ఇప్పటికైనా మన ధోరణి మారాలి.

మనం అవసరంలేనప్పుడు అన్యభాషలపై ఆధారపడడం మానుకోవాలి. ఈ సాంకేతిక క్రాంతి కాలంలో రాయడానికి తెలుగు కీ బోర్డును డౌన్లోడ్ చేయడం, తెలుగును తొందరగా రాసే అలవాటు పడడానికి ఎక్కువ కాలము, తర్ఫీదు అవసరంలేదు.

పదాలు తప్పైనా అవతలి వారు వెంటనే సరిచేసుకొని అసలు అర్థం తెలియడానికి ఎక్కువ సమయం పట్టదు.

1.మన భాషను ఎవరో వచ్చి కాపాడరు.

2.అది మన నుంచే మొదలవ్వాలి.

3.అప్పుడే మన భాష పరభాషకాకుండా మనగ గలుగుతుంది.


ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నెం. eT-WAT-South-17-2023, తేది. 07.07.2023

పని పేరు: విశాఖపట్నం వద్ద మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు స్విమ్మింగ్ పూల్ సైడ్ విస్తరణ చేయుట

సుమారు పని విలువ: ₹ 31,39,596.01, బయానా: ₹ 62,800/-, పని పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయము: 01.08.2023న 1330 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http:// www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-348/O/23-24


## జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): వైసీపీ ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పథకం నేడు నక్కపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో జరిగాయి ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్సీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు మాట్లాడుతూ అన్ని సేవలు జగనన్న సురక్ష పథకంలో వాటిని ప్రజలం దరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని సమస్యలు పరిష్కారం వేగవంతంగా జరుగుతుందని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాలకు జగనన్న సురక్ష పథకం ఒక వరమని పేద ప్రజలు వారి యొక్క సమస్యలను హిందూ విన్నవించుకొని సద్వినియోగపరుచు కోవాలని అధికారులు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన ఈ కార్యక్రమంలో అన్నారు. వారితోపాటు వైసిపి కోఆర్డినేటర్ మరియు మౌలిక సదుపాయాలు పట్టణాభివృద్ధి డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యలు నెరవేర్చుకొనుటకు అభివృద్ధి కి పథకం ప్రజలకు మేలు జరుపుతుందని ఆయన అన్నారు. వీరితోపాటు ఎంపీడీవో ఎమ్మార్వో తదితర శాఖల అధికారులు, ఎంపీపీ రత్నం జెడ్పిటిసి కాసులమ్మ వైస్ ఎంపీపీలు నానాజీ ఈశ్వరరావు స్థానిక సర్పంచ్ జయ రత్నకుమారి ఎంపీటీసీలు వైసిపి నాయకులు చంద్రరావు నరసింహమూర్తి బాబురావు అల్లాడి కొండ మణి రాజు పాపారావు వివిధ గ్రామాల సర్పంచులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరుకు సిఐటియు వినతి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, కాకినాడ నగర పాలక సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ స్పందనలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లాకు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ కాకినాడ జిజిహెచ్ లో శానిటేషన్ వర్కర్స్ కు పి.ఎఫ్. చెల్లింపు విషయంలో కార్మికుల వాటా, యజమాని వాటా రెండూ కలిపి కార్మికుల జీతాల నుండే మినహాయిస్తున్నారని తెలిపారు.దీనివల్ల ప్రతీ కార్మికుడు నెలకు రూ.1400లకు పైగా నష్టపోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆరోగ్య శ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, వివిధ విభాగాల్లో సేవలు అందిస్తున్న కాంట్రాక్టు కార్మికులు 5 వ తేదీ లోపు జీతాలు చెల్లింపు జరగడం లేదన్నారు. జిజిహెచ్ లో పెరుగుతున్న రోగుల సంఖ్య కు అనుగుణంగా పారామెడికల్ మరియు ఎఫ్ఎన్ఓ, ఎంఎన్ఓ వంటి సేవలు అవసరమన్నారు. అందువల్ల తొలగించబడిన ఆప్కాస్ ఉద్యోగులు, వికాస ఏజెన్సీ ఉద్యోగులను హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం విధుల్లోకి తీసుకోవాలన్నారు. కాకినాడ నగర పాలక సంస్థ లో అవుట్ సోర్సింగ్ కార్మికులకు జీతంతో పాటే హెల్త్ అలవెన్సు చెల్లించాలన్నారు. శానిటేషన్ వాహన డ్రైవర్స్ కు కూడా హెల్త్ అలవెన్సు ఇప్పించాలని, పార్క్ లు, వాటర్ వర్క్స్, క్లాప్ డ్రైవర్స్ కు జీఓ నెంబర్ 7 ప్రకారం జీతాలు చెల్లించాలని, వారాంతపు సెలవులు, 15 క్యాజువల్ లీవులు అమలు చేయాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నగర పాలక సంస్థ కార్యదర్శిని ,జిజిహెచ్ సిఎస్ ఆర్ఎంఓ లను కలెక్టరు ఆదేశించారు. జిల్లా కలెక్టరు స్పందన పట్ల సిఐటియు తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నామని వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.విజయ్ కుమార్,ఆర్.రమేష్, జె.శేషు, రవి, లక్ష్మీప్రియ,కృష్ణవేణి, చంద్రకళ తదితరులు కలెక్టరును కలిసిన వారిలో ఉన్నారు.

## "పేడాడ" ఆతిథ్యాన్ని స్వీకరించిన ఆర్ కృష్ణయ్య



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య విశాఖ వచ్చిన సందర్భంగా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి గారు నివాసానికి సాదరంగా ఆహ్వానించారు.ఈ మేరకు పేడాడ రమణికుమారి అందించిన ఆతిథ్యం స్వీకరించారు. కృష్ణయ్యకి ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కాసేపు కృష్ణయ్య ముచ్చటించారు.

## వీడియోలతో కోటీ సంపాదించిన యూట్యూబర్ ఇంటిపై ఐటీ దాడులు

లఖ్‌నవూ: యూట్యూబ్ వీడియోలు చేయడం ద్వారా రూ.కోటికి పైగా ఆదాయం సంపాదించిన ఓ యూట్యూబర్ ఇంట్లో ఐటీ శాఖ అధికారులు దాడులు జరిపారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీకి చెందిన తస్లీమ్ అనే యూట్యూబర్ ఇంట్లో రూ.24లక్షలు గుర్తించినట్టు అధికారులు తెలిపారు. తస్లీమ్ కొన్నేళ్లుగా ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడని.. దాదాపు రూ.కోటికి పైగా సంపాదించినట్టు పేర్కొన్నారు. అయితే, చట్టవిరుద్ధమైన మార్గాల ద్వారా ఇంత మొత్తాన్ని సంపాదించాడని అధికారులు ఆరోపించగా.. అతడి కుటుంబ సభ్యులు వాటిని తోసిపుచ్చారు.

షేర్ మార్కెట్‌కు సంబంధించిన వీడియోలు చేసే తస్లీమ్ తనకు వచ్చిన ఆదాయంపై పన్ను కూడా చెల్లించాడని అతడి సోదరుడు తెలిపారు. యూట్యూబ్ ద్వారా సంపాదించిన 1.2కోట్ల మొత్తానికి ఇప్పటికే రూ.4లక్షల పన్ను చెల్లించాడని వివరించారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని.. యూట్యూబ్ ఛానల్ నిర్వహించడం ద్వారా తాము మంచి ఆదాయం పొందుతున్నట్టు వివరించారు. ఇదే నిజమన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐటీ దాడులు ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న కుట్ర అన్నారు. మరోవైపు, ఈ దాడులపై తస్లీమ్ తల్లి కూడా స్పందించారు. తన కుమారుడిని కావాలనే కేసులో ఇరికిస్తున్నారంటూ వాపోయారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కాకినాడ, (విశాఖ సమాచారమ్): పరిసరాల శుభ్రత పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత కావాలి అని ఎలుగెత్తుతూ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ కమిటీ పిలుపుమేరకు అలయన్స్ వివేకానంద క్లబ్ ఆధ్వర్యంలో కాకినాడ శాంతినగర్ లో గల సంజీవయ్య పార్కు నందు స్వచ్ఛభారత్ ,మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలై. వసుం శ్రీనివాసరావు విడిజి1 అలై.కే.సతీష్ డిసిటి అలై హరిబాబు క్లబ్ ట్రెజరర్ అలై. చాందిని శ్రీవల్లి క్లబ్ సభ్యురాలు ఎఎస్ఎం కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులుచర్యలు చేపట్టాలి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా.. డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, ఇంచార్జ్ జెడ్పీ సీఈవో ఎ.రమణా రెడ్డిబీ బిసి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, డీఎస్ సునీతలతో కలిసి హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను సావధానంగా విని, అర్జీలను పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులను కలెక్టరు కృతికా శుక్లా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-436 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఒకే అంశంపై పదే పదే అర్జీలు నమోదు కాకుండా అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టరు డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దూద్ సాగర్ దూకుడు

### దూద్‌సాగర్ జలపాతం కింద రైలు సంచారం



బెంగళూరు: కర్ణాటక-గోవా రాష్ట్ర సరిహద్దులో ఉన్న దూద్‌సాగర్ జలపాతాన్ని తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తారు. పర్యాటకుల సంచారంపై రైల్వే శాఖ ఆంక్షలు విధించాల్సిన పరిస్థితి నెలకొంది. సెలవు రోజు ఆదివారం దూద్‌సాగర్ జలపాతాన్ని తిలకించేందుకు యశ్వంతపుర- నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కేందుకు భారీ సంఖ్యలో రైలు పట్టాలపై పర్యాటకులు బారులు తీశారు. జలపాతాన్ని తిలకించేందుకు రైలు పట్టాలపై నడిస్తే చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని రైల్వే అధికారులు హెచ్చరించారు. జలపాతం వద్ద ప్రమాదం పొంచి ఉన్నందు వల్ల పర్యాటకులు పట్టాలపై సంచరించవద్దని విజ్ఞప్తి చేశారు. అయినా హెచ్చరికలను పట్టించుకోకుండా పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వచ్చారు. మండోవి నదిపై నాలుగు అంచెల్లో 310 మీటర్ల ఎత్తు నుంచి జలపాతం నీరు పాల నురుగలా కిందకు దూకుతాయి. ఆ దృశ్యాలను తిలకించేందుకు ప్రజలు పోటీ పడుతున్నారు. పడమటి కనుమల నుంచి మండోవి నది గోవా- కర్ణాటక సరిహద్దులో ప్రవహిస్తుంది. జలపాతం గోవాలో ఉంటే రైలు మార్గం కర్ణాటకలో ఉంది. ఉభయ రాష్ట్రాల ప్రజలు జలపాతాన్ని తిలకించేందుకు ఎక్కువగా వస్తున్నారు. బస్సు, రైలు మార్గాల ద్వారా ప్రదేశానికి వచ్చి జలపాతాన్ని తిలకిస్తున్నారు. అక్కడ ఉన్న కొండల్లో ట్రెక్కింగ్ నిర్వహించేందుకు ఉభయ రాష్ట్రాల అటవీ శాఖలు అనుమతులు ఇచ్చాయి. ట్రెక్కింగ్ చేసేందుకు యువతీ యువకులు అక్కడికి వస్తున్నారు. వర్షం కురుస్తున్న సమయంలో కొండపై బండరాళ్ల కిందపడే అవకాశాలు ఉన్నందు వల్ల పర్యాటకులు రావద్దని రైల్వే అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## టీడీపీని సర్వనాశనం చేసింది దేవినేని ఉమానే

### వైసీపీ ఎమ్మెల్యే సింహాద్రి



మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావుపై కృష్ణా జిల్లా అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ తీవ్ర విమర్శలు చేసారు. రెండు రోజుల పాటు అవనిగడ్డ నియోజకవర్గంలో టీడీపీ భవిష్యత్తుకు భరోసా బస్సు యాత్ర నిర్వహించింది. దేవినేని ఉమాతో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. నియోజకవర్గం అభివృద్ధిపై పలు విమర్శలు చేసారు. అవనిగడ్డలో మట్టి, ఇసుక దోపిడీ జరుగుతుందని దేవినేని ఉమా ఆరోపించారు. 2020లో జరిగిన డాక్టర్ కోట శ్రీహరిరావు హత్య వెనుక ఎవరున్నారో తేల్చలేకపోయారని ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసారు. దీనికి కౌంటర్ గా ప్రెస్ మీట్ పెట్టి మరీ దేవినేని ఉమాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు సింహాద్రి.. అసలు ఉమ్మడి కృష్ణా జిల్లాలో టీడీపీ తుడిచిపెట్టుకుపోవడానికి కారణం ఉమా అని ఆరోపించారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహించి రౌడీలకు, గూండాలకు సకల సౌకర్యాలు కల్పించింది దేవినేని ఉమానే అన్నారు. ఉమా చేసిన అవినీతి, అరాచకాలు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని సింహాద్రి రమేష్ బాబు మండిపడ్డారు. ఎమ్మెల్యే టిక్కెట్ కోసం సొంత వదినను హత్య చేసి రాజకీయాల్లోకి వచ్చారని.. ఆయన వల్లనే తెలుగుదేశం పార్టీ సర్వనాశనం అయిందని ఆరోపించారు. అంతెందుకు కులాలవారీగా తగవులు పెట్టింది దేవినేని ఆయన కుటుంబ సభ్యులేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొన్నేళ్ల క్రితం రాష్ట్రం కులాల గొడవలతో అల్లకల్లోలం కావడానికి దేవినేని ఉమా.. ఆయన కుటుంబమే కారణమని చెప్పారు.

పార్లమెంట్ ల వారీగా తెలుగుదేశం పార్టీ మొదట విడత మేనిఫెస్టో పై భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో బస్సు యాత్రలు నిర్వహిస్తోంది. ఇప్పటికే ఉమ్మడి కృష్ణా జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పర్యటించిన బస్సు యాత్ర అవనిగడ్డ చేరుకుంది. స్థానిక ఎమ్మెల్యేలను టార్గెట్ గా బస్సు యాత్రను నిర్వహిస్తున్నారు టీడీపీ నాయకులు. ఇదే కోవలో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ పైనా విమర్శలు చేయడంతో.. దేవినేని ఉమాతో పాటు మిగిలిన టీడీపీ నాయకులకు గట్టి కౌంటర్ ఇచ్చారు రమేష్ బాబు.

## ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 62 మంది పై కేసులు నమోదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.

మునగపాక మండలం, మెలిపాక గ్రామ సమీపంలో ముందస్తు సమాచారం మేరకు ఎస్సై మహమ్మద్ అలీ షరీఫ్ సిబ్బంది తో కోడిపందాలు ఆడుతున్న వారిపై దాడి చేసి, 8మంది నిందితులను అరెస్ట్ చేసి, 12,400/- నగదు, 8 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్న మునగపాక పోలీసులు.

నర్సీపట్నం టౌన్ పి.ఎస్ పరిధి లో వేణునాయుడు పేట సమీపంలో ముందస్తు సమాచారం మేరకు ఎస్.హెచ్.ఓ గణేష్ సిబ్బంది తో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి, 4 గురు నిందితులను అరెస్ట్ చేసి, ?4,200/- నగదు, పేక ముక్కలను ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.

అనకాపల్లి రూరల్ పి.ఎస్ పరిధి లో సుందరయ్య పేట గ్రామ సమీపంలో ముందస్తు సమాచారం మేరకు ఎస్సై సిహెచ్.నర్సింగరావు సిబ్బంది తో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, ?1200/- నగదు, పేక ముక్కలను ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.

జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 2 కేసులు నమోదు చేసి, ఇద్దరిని నిందితులను అదుపులోనికి తీసుకొని, 2 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 70 మంది పై కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 32 మంది పై కేసులు నమోదు చేశారు.

ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 62 మంది పై కేసులు నమోదు చేశారు.

ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 799 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,96,700/-లను విధించారు.

ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 19 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటికే 5,78,388 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,06,368 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపిఎస్., ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు తమ పరిధిలో ప్రజలకు దిశా యాప్, సైబర్ నేరాలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

## స్కూల్ బస్సులపై రవాణాశాఖ అధికారుల ప్రత్యేక తనిఖీలు 9 కేసులు నమోదు




కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): సోమవారం ఆనందపురం, బోయపాలెం, మద్దిల పాలెం, ఎన్ఎడి, గాజువాక, తదితర ప్రాంతాలలో స్కూలు/ బస్సులను తనిఖీ చేయడం జరిగింది. అందులో 6 బస్సులకు ఓవర్ లోడ్, 2 బస్సులకు ఇతర కేసులు రాయడం. జరిగింది. పిట్నెస్ సంబంధించి ఎటువంటి కేసులు నమోదు కాలేదు.

ఈ తనిఖీల లో మోటర్ వాహన తనిఖీ అధికారులు గణేష్ రెడ్డి, ఆర్ సుదీర్, రోక్కి మున్నిస. కే. ప్రవీణ్ కుమార్, చింత మన్ మోహన్, పి. సిరిస హరిప్రసాద్, శ్రీనివాస్ యాదవ్, సుమన్ కుమార్, సృజన, మాధవి, వై. లలిత తదితరులు పాల్గొన్నారు.

# వేరుశెనగ నూనెను వంటకు వాడితే ఆరోగ్యానికి మంచిది



నేడు, చాలా మంది తమ ఆహారంలో ఎక్కువ నూనెను చేర్చుకోవాలనే ఆలోచనతో భయంతో వణుకుతున్నారు. అంతేకాదు ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి కొందరు కొన్ని రకాల నూనెలను కొనుగోలు చేస్తుంటారు.. కానీ వాస్తవానికి ఏ నూనె వాడాలో తెలియక అందరూ తికమక పడుతున్నారు.

ఆహారం ద్వారా వివిధ రూపాల్లో కొవ్వులు శరీరంలోకి చేరుతాయి. ధాన్యాలు, పాలు మొదలైన వాటిలో కనిపించని కొవ్వులు ఉంటాయి. నూనె, నెయ్యి మొదలైన వాటిలో కనిపించే కొవ్వు ఆమ్లాలు ఉంటాయి.

వీటిలో, అసంతృప్త కొవ్వు ఆమ్లాలు కలిగిన కొవ్వులు ప్రయోజనకరంగా ఉంటాయి. సంతృప్త కొవ్వు ఆమ్లాలు కలిగిన కొవ్వులు హానికరం. ఇది శరీరంలో అనవసరమైన ప్రదేశాల్లో పేరుకుపోయి వ్యాధులను కలిగిస్తుంది. చెడు కొవ్వులు ఎక్కువగా మాంసాహారం నుండి వస్తాయి. ఈ విభాగంలో మీరు వేరుశెనగ యొక్క ప్రాముఖ్యత గురించి వివరంగా చూడవచ్చు.

వేరుశెనగ నూనె అనేది వేరుశెనగలను దంచి వడకట్టడం ద్వారా లభించే నూనె. ఈ వేరుశెనగ నూనె ఎక్కువగా ఉపయోగించే వంట నూనె. ఇది పసుపు రంగులో ఉంటుంది. శుద్ధి చేసిన తర్వాత అది లేత పసుపు రంగులో ఉంటుంది. వేరుశెనగ నూనె వేయించడానికి ఉత్తమమైన నూనె. దీని మరిగే స్థానం 230 డిగ్రీలు కాబట్టి ఇది సురక్షితమైన మరియు ఉత్తమమైన నూనె.

**కేలరీలు:** వేరుశెనగ నూనె చాలా పోషకమైనది. 100 గ్రాముల వేరుశెనగ నూనె శరీరానికి 884 కేలరీలను అందిస్తుంది.

**కొవ్వులు పేరుకుపోవు:** పిడ్లు సమృద్ధిగా ఉంటాయి. సంతృప్త కొవ్వులు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా శరీరాన్ని గ్రహించి నిరోధించడంలో సహాయపడతాయి.

**ఒమేగా 6:** వేరుశెనగ నూనెలో 'ఒమేగా 6' అనే ఫ్యాటీ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది.

**కొవ్వును తొలగిస్తుంది:** వేరుశెనగ నూనెలో 'బీటా-సిటోస్టెరాల్' అనే ద్వితీయ రసాయనం ఉంటుంది. కొలెస్ట్రాల్‌ను తొలగించే శక్తి దీనికి ఉంది.

వేరుశెనగ నూనెలో 'విటమిన్-ఇ' పుష్కలంగా ఉంటుంది. ఈ విటమిన్ ఇ మీ చర్మానికి మరియు ఆరోగ్యానికి మంచిది.

**ఫోలిక్ ఆమ్లం:** ఇందులో ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఫోలిక్ యాసిడ్ తక్కువగా ఉంటే, రక్తంలో హిమోగ్లోబిన్ పరిమాణం తగ్గుతుంది. హిమోగ్లోబిన్ స్థాయి తగ్గితే, ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గుతుంది. ఎర్ర రక్త కణాలలో ఇనుము లోపం రక్తహీనతకు కారణమవుతుంది.

**శరీరంలో వేడి కోసం..** 2 చెంచాల వేరుశెనగ నూనెలో సగం గుప్పెడు గులాబీ రసం మరియు అర చెంచా తేనె కలపండి. దీన్ని వారానికోసారి శరీరానికి రాసుకుని స్నానం చేస్తే చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది. ఆహారానికి రుచిని జోడించడానికి వేరుశెనగ నూనెను ఉపయోగిస్తాము. బాదంలో నూనె కంటే పోషకాలు ఎక్కువ. మంచి కొవ్వును పొందడానికి దీన్ని ఆహారంలో చేర్చండి. చర్మానికి వెచ్చదనం మరియు కాంతిని ఇస్తుంది.

**పోషకాల మొత్తం:** ఒక టేబుల్ స్పూన్ వేరుశెనగ నూనెలో పోషక స్థాయిలు ఇవ్వబడ్డాయి.

కేలరీలు: 119
కొవ్వు: 14 గ్రాములు
సంతృప్త కొవ్వు: 2.3 గ్రాములు
మోనోశాచురేటెడ్ కొవ్వు: 6.2 గ్రాములు
బహుళఅసంతృప్త కొవ్వు (పాలిఅన్‌శాచురేటెడ్ కొవ్వు): 4.3
విటమిన్ ఇ : 11%
ఫైటోస్టెరాల్స్: 27.9 మి.గ్రా

**వేయించడానికి అనుకూలం:** వేరుశెనగ నూనెలో మోనోశాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి అధిక ఉష్ణోగ్రతల వద్ద వండాల్సిన ఆహారాలకు ఇది ఉత్తమంగా ఉపయోగపడుతుంది. ఇందులో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఈ విటమిన్ ఇ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది.

**క్యాన్సర్ నుండి రక్షించండి:** వేరుశెనగ నూనెలో అధిక స్థాయి యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్లు మరియు వయస్సు సంబంధిత సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయి.

**రోజువారీ అవసరం:** మరో 1 టీస్పూన్ వేరుశెనగ నూనె మీ రోజువారీ విటమిన్ ఇలో 11% అందిస్తుంది.

**కార్డియోవాస్కులర్ సమస్యలు :** ఈ వేరుశెనగ నూనెలో అధిక స్థాయిలో యాంటీ-ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ ఉండటం వల్ల మీ హృదయ సంబంధ సమస్యలను తగ్గిస్తుంది. ఇది ఇన్సులిన్ లోపాన్ని సరిచేయడంలో కూడా సహాయపడుతుంది.

**గర్భిణీ స్త్రీలకు..** గర్భిణీ స్త్రీలకు ఫోలిక్ యాసిడ్ అవసరం. నిత్యం కొబ్బరినూనె వాడితే ప్రసవం తేలికవుతుందని అంటున్నారు. మధుమేహాన్ని నివారిస్తుంది.

**గుండె కవాటాలను రక్షించడానికి :** వేరుశెనగలో ఉండే రెస్వెట్రాల్ అనే పదార్థం గుండె కవాటాలను రక్షిస్తుంది. గుండె జబ్బులను నివారిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్ పాలీఫెనాల్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

**యవ్వన రూపం:** యవ్వన రూపాన్ని ఎక్కువ కాలం మెయింటైన్ చేస్తుంది. వేరుశెనగ నూనెలోని నియాసిన్ మెదడు అభివృద్ధికి మరియు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. ఒమేగా 6 ఫ్యాటీ ఆయిల్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్ నివారిస్తుంది. ఇది మహిళల్లో గర్భాశయ కణితులు మరియు సిస్టులు ఏర్పడకుండా నిరోధిస్తుంది.

**లోటుపాట్లు :** వేరుశెనగ నూనెలో అధిక కంటెంట్ ఉన్నప్పటికీ, దీనికి కొన్ని లోపాలు కూడా ఉన్నాయి. మీరు ఖచ్చితంగా తెలుసుకోవాలి. ఇందులో ప్రో-ఇన్‌ఫ్లమేటరీ ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. కాబట్టి ఇది కొన్ని ఆరోగ్య సమస్యలను కూడా కలిగిస్తుంది. అయితే మార్కెట్లో లభించే నూనెల కంటే ఇది ఆరోగ్యకరం.

**వేయించడానికి...!** శుద్ధి చేయని వేరుశెనగ నూనె, రైస్ బ్రాన్ ఆయిల్ వేయించడానికి ఉపయోగించవచ్చు. మొక్కజొన్న నూనె, పొద్దుతిరుగుడు నూనె, సోయాబీన్ నూనెను వేయించడానికి ఉపయోగించవచ్చు.

**మంచి నూనె :** నెయ్యి మసాలా చేయడానికి, దోసె కాల్చడానికి మరియు నేరుగా ఆహారంలో చేర్చడానికి ఉపయోగించవచ్చు. కాల్చడం వంటి వాటి కోసం కాదు. ఏ నూనె అయినా సరిగా ఆరకపోయినా... మరీ పొడిగా ఉన్నా అంటే పొగకు సరిపడా ఉడకకపోయినా ప్రమాదమే.

# చపాతీకి గ్రేట్ కాంబినేషన్... ఢాబా స్టైల్ ఎగ్ భుర్జీ



తినాలని ప్లాన్ చేస్తున్నారా? దీనితో ఎలాంటి సైడ్ డిష్ చేస్తారా అని ఆలోచిస్తున్నారా? మీ ఇంట్లో ఉన్నవాళ్లు పనీర్‌ను ఇష్టపడతారా? దాని కోసం, కేవలం ఎగ్ తో గ్రేవీ, మసాలా లేకుండా, బుర్జీని కొంచెం డిఫరెంట్‌గా సర్వ్ చేయండి. దాని కోసం ఢాబా స్టైల్ ఎగ్ బుర్జీని కూడా చేయండి.

ఈ ఎగ్ బుర్జీ చపాతీతో మాత్రమే కాకుండా దాల్చాతో కూడా అద్భుతంగా ఉంటుంది. సాయంత్రం పిల్లలకు ఆకలిగా ఉన్నప్పుడు ఎగ్ బుర్జి కూడా వడ్డించవచ్చు. ముఖ్యంగా దీన్ని చేయడం చాలా సులభం.

మీరు ఢాబా స్టైల్ ఎగ్ బుర్జీని ఎలా తయారు చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా?

కావాల్సినవి: గుడ్లు - 2 పచ్చి గుడ్లు, 4 ఉడికించిన గుడ్లు, నూనె - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - 1/2 tsp, పచ్చిమిర్చి - 2, ఉల్లిపాయ - 1, అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్ టమోట - 1, కాశ్మీరీ కారం పొడి 1టీ స్పూన్, పసుపు పొడి - 2 చిటికెడు, మిరియాల పొడి - 1 టేబుల్ స్పూన్, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా పొడి 1/4 టీస్పూన్, గరం మసాలా - 1/2 tsp, ఉప్పు - రుచి ప్రకారం, కొత్తిమీర - కొద్దిగా.

ఎగ్ బుర్జి ఎలా తయారు చేయాలి వేయించడానికి పాన్లో నూనె మరియు వెన్న కలిపి వేడి చేయండి. అందులో తరిగిన ఉల్లిపాయలను వేయించాలి. ఉల్లిపాయ ఎర్రగా మారినప్పుడు తరిగిన వెల్లుల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. మీడియం మంట మీద మూడు నిమిషాలు వేయించాలి. తర్వాత టొమాటో ముక్కలు వేసి మరో రెండు నిమిషాలు వేయించాలి. ఇప్పుడు పొడి మసాలాలన్నీ ఒక్కొక్కటిగా వేయాలి. పసుపు పొడి, కాశ్మీరీ కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి మరియు రుచికి ఉప్పుతో 3-4 నిమిషాలు వేయించాలి. కొత్తిమీర తరుగు మరియు కొద్దిగా షేక్ చేయండి. టమోటాలు కరిగినప్పుడు, కొద్దిగా నీరు కలపండి. గ్రేవీ ఉడకబెట్టడం ప్రారంభించినప్పుడు, అందులో 2 గుడ్లు పగులగొట్టండి. తక్కువ మంట మీద రెండు నిమిషాలు వేయించాలి. ఉడికించిన గుడ్లను తురుము వేసి కలపాలి. గరం మసాలా పొడి మరియు తరిగిన కొత్తిమీర ఆకులు వేయండి. తక్కువ మంట ద్వారా అన్ని పదార్థాలను కలపండి. చివరగా, కరిగించిన వెన్న యొక్క 2 టేబుల్ స్పూన్లు కదిలించు. అంతే ఢాబా స్టైల్ ఎగ్ బుర్జి రెడీ.

# ఈ 5 హెర్బల్ టీలు వర్షాకాలంలో ఉత్తమమైనవి



ఆరోగ్యంగా ఉండాలంటే సీజన్‌ను బట్టి ఆహారం తీసుకోవాలి. ఇప్పుడు వర్షాకాలం, వేసవి కాలం కంటే వర్షాకాలంలో పూర్తిగా భిన్నమైన ఆహారాన్ని తినాలి. ఈ సమయంలో లవంగాలు, ఎండుమిర్చి, యాలకులు వంటి మసాలా దినుసులు మంచివి. సాధారణ టీ కంటే వర్షాకాలంలో టీ తాగడం మంచిది.

ఎందుకంటే వర్షాకాలంలో జీర్ణక్రియ కొంచెం నెమ్మదిగా ఉంటుంది మరియు జలుబు-దగ్గు ఎక్కువగా ఉంటుంది. కానీ హెర్బల్ టీ తాగడం వల్ల జీర్ణక్రియ జరిగి శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది కాబట్టి ఈ రకమైన జలుబు, దగ్గు వంటి సమస్యలు తగ్గుతాయి. కాబట్టి వర్షాకాలంలో హెర్బల్ టీ తాగడం మంచిది.

రుతుపవనాలకు ఈ హెర్బల్ టీలు ఉత్తమమైనవి:

1. **తులసి టీ:** ఒక కప్పు నీళ్ళు తీసుకుని దానికి 5 రెమ్మల తులసిని వేసి మరిగించి, దానికి కొంచెం తేనె వేసి త్రాగాలి.
2. **అల్లం టీ:** వర్షాకాలం మరియు చలికాలంలో అల్లం టీ చాలా మంచిది. ఇది చర్మాన్ని వెచ్చగా ఉంచుతుంది. పాలలో కొంచెం అల్లం గ్రైండ్ చేసి అందులో టీ పొడి వేసి తాగాలి. కావాలంటే పంచదార వేసుకోవచ్చు కానీ పంచదార వేసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు.
3. **పిప్పరమింట్ టీ:** 3 కప్పుల నీళ్లలో 2-3 పుదీనా ఆకులను తీసుకుని చేతితో ముక్కలుగా కోసి 10 నిమిషాలు మరిగించి అందులో కాస్త తేనె కలుపుకుని తాగాలి.
4. **గ్రీన్ టీ:** ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తీసుకోవడం చాలా మంచిది, ఇది పొట్టలోని కొవ్వును కరిగిస్తుంది.
5. **నిమ్మ గడ్డి:** నిమ్మ గడ్డి రెండు ముక్కలను తీసుకుని పగలగొట్టి 2 కప్పుల నీళ్లలో వేసి మరిగించి, ఉడకేటప్పుడు చిటికెడు పొడి వేసి, తేనె కలుపుకుని తాగాలి.

# ఫోన్ అతిగా వాడుతున్నారా ?



ఇప్పుడు ప్రతిఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చేసింది. ఫోన్ లేకుండా ఒక్కరోజు కూడా ఉండలేకపోతున్నారు నెటిజన్లు. ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ లేనిరోజుల్లో ప్రజలు అప్పట్లో ఉన్న మామూలు ఫోన్లకు ఇంతలా అడిక్ట్ కాలేదు. కానీ ఇప్పుడు మాత్రం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఫోన్ లేకుండా అసలు ఏ పనులు కూడా చేసుకోలేని పరిస్థితి ఉంది.

ప్రొద్దున లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే దాకా సగం పనులు ఫోన్లతోనే జరుగుతున్నాయి. కొందరైతే గంటల కొద్ది ఫోన్ చూడటంలోనే మునిగిపోతున్నారు. కానీ ఆరోగ్య నిపుణులు మాత్రం ఈ అలవాటును హెచ్చరిస్తున్నారు. అతిగా వాడితే ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు.

మామూలుగా ఉదయం ఫోన్‌లో వచ్చే నోటిఫికేషన్‌లు, ఈ-మెయిల్‌లను చాలా మంది చెక్ చేసుకుంటాయి. అలాగే సోషల్ మీడియాలో వచ్చే అప్‌డేట్లను చూస్తుంటారు. అయితే ఈ సందేశాల వల్ల అనవసరంగా ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని అంటున్నారు. వీటివల్ల మనసులో ప్రతికూలతలు పెరుగుతాయని దీంతో ఆ రోజంతా దాని ప్రభావం కనిపించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి అనేక రకాల సమాచారం కోసం వెతుకుతుంటారు. వాట్సాప్, ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చే మెసేజ్‌లు రీల్స్ చూస్తూ ఉండిపోతారు. అయితే వీటి ప్రభావం మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే కంటి ఆరోగ్యము కూడా దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మనిషికి ప్రతిరోజూ మంచి నిద్ర అవసరం. కానీ రాత్రి చాలాసేపటి వరకు చాలామంది ఫోన్‌లోనే మునిగిపోతారు. వాస్తవానికి మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూ లైట్ మెలటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తికి అడ్డుతగులుతుంది. ఆ హార్మోన్ మనిషికి నిద్ర రావడంలో సహాయపడుతుంది. ఎక్కువ సేపు ఫోన్ చూస్తే కాంతి చాలాసేపటి వరకు కళ్లపై ఉండటం వల్ల నిద్రలేమి సమస్యకు కూడా దారితీస్తుంది.

# ఈ సమస్యలు ఉన్నవారు కలబంద అస్సలు వాడకూడదు..



కలబంద చర్మం, జుట్టు సమస్యలను తగ్గిస్తుంది. అలాగే శరీరంలోని అధిక ఉష్ణోగ్రతను తగ్గిచడంలోనూ సహాయపడుతుంది. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో కలబందను తీసుకోవడం వలన శరీరంలోని ఉష్ణోగ్రత తగ్గడమే కాకుండా.. ఇతర అనారోగ్య సమస్యలను తగ్గిస్తుంది. అయితే కలబందను అన్ని సమయాల్లోనూ తీసుకోవడం చాలా ప్రమాదం..

ముఖ్యంగా కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవారున్నారు. శ్రుతిమించి తీసుకోవడం వలన మంచి కూడా చెడు జరుగుతుంది. కలబందను అధికంగా తీసుకోవడం వలన అనేక వ్యాధులు వచ్చే ప్రమాదముంది.

గ్యాస్ సమస్య, మలబద్ధకం ఉన్నవారు కలబంద తినకూడదు. గ్యాస్, మలబద్ధకం సమస్యలు ఉన్నవారు సమస్యను తీసుకోవడం మరింత పెంచుతుంది. అలాగే గర్భధారణ సమయంలో ఉన్నవారు కలబందను తీసుకోవద్దు.

దీని వలన గర్భాశయంలో మరిన్ని సమస్యలు వచ్చే ప్రమాదముంది. దీంతో అబార్షన్, పుట్టుకతో లోపాలు వచ్చే సమస్యలు ఉన్నాయి

గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు కలబందను తీసుకోవడం మానుకోవాలి. దీనివలన శరీరంలో అడ్రినలిన్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అవుతుంది. ఇది సరిగ్గా లేని గుండె స్పందన సమస్యలను కలిగిస్తుంది.

అలాగే నాడీ సమస్యలు, ముఖ్యంగా కిడ్నీ స్టోన్ ఉన్నవారు కలబందను అస్సలు తీసుకోవద్దు. దీనివలన కిడ్నీ సమస్య మరింత పెరిగే అవకాశం ఉంది. కలబందను తీసుకోవడం వలన రక్తపోటు సమస్య కలుగుతుంది. అందువలన తక్కువ రక్తపోటు ఉన్నవారు కలబందను తీసుకోవద్దు.

# రోజూ ఈ పదార్థాలు తీసుకుంటే మధుమేహం ముప్పుండదు




ఆధునిక జీవన విధానంలో ప్రధాన సమస్యగా మారిన వ్యాధి డయాబెటిస్. కేవలం ఆహారపు అలవాట్లు, జీవనవిధానమే దీనికి కారణం. డయాబెటిస్ వ్యాధి ఎంత సాధారణంగా కన్పిస్తుందో అంత ప్రమాదకరం. అయితే కొన్ని రకాల ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకుంటే డయాబెటిస్ సమస్య ఉండదంటున్నారు. అదెలాగో చూద్దాం..

మధుమేహం వ్యాధికి ఇప్పటి వరకూ సరైన పూర్తి చికిత్స లేదు. వివిధ రకాల మందులతో కేవలం నియంత్రణ ఒక్కటే సాధ్యం. అందుకే డయాబెటిస్ వ్యాధి విషయంలో అప్రమత్తత చాలా అవసరం. ఎప్పటికప్పుడు నియంత్రణలో ఉంచుకోవాలి. ముఖ్యంగా తినే ఆహారం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చెడు ఆహారపు అలవాట్లు, జీవనవిధానం డయాబెటిస్ వ్యాధికి ప్రధాన కారణాలు. శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగడం వల్ల చాలా రకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. అందుకే బ్లడ్ షుగర్ లెవెల్స్ ఎప్పుడూ నియంత్రణలో ఉండాలి. రోజూ క్రమం తప్పకుండా కొన్ని ఆహార పదార్థాలు తీసుకుంటుంటే డయాబెటిస్ ముప్పు నుంచి తప్పించుకోవచ్చంటున్నారు.

గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. చాలా ఉపయోగకరం కూడా. ఎందుకంటే వీటిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మీరు మీ డైట్‌లో గుడ్లు చేరిస్తే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అదే సమయంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి.

తృణ ధాన్యాలు ఆరోగ్యానికి ఓ ఔషధంలా పనిచేస్తాయి. ఇందులో ఉండే లిక్విఫైడ్ ఫైబర్ కారణంగా మధుమేహం ముప్పు ఉండదు. ఎందుకంటే ఫైబర్ అనేది డయాబెటిస్‌కు విరుగుడు. ఓట్స్, గోధుమలు, జొన్నలు వంటివి తీసుకుంటే మెరుగైన ఫలితాలుంటాయి.

ప్రతి భారతీయ కిచెన్‌లో తప్పకుండా కన్పించే దాల్చినచెక్కతో డయాబెటిస్ వ్యాధికి మంచి పరిష్కారముంటుంది. ఇందులో వివిధ రకాల పోషకాలుంటాయి. దాల్చిన చెక్క శరీరంలో లిపిడ్ లెవెల్స్ తగ్గిస్తాయి. ఫలితంగా బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ రోగులు బాడీ మాస్ ఇండెక్స్ తగ్గించేందుకు దాల్చిన చెక్కను వినియోగించవచ్చు. రోజువారీ ఆహార పదార్థాల్లో దాల్చిన చెక్కను జోడిస్తే మధుమేహం వంటి ప్రమాదకర వ్యాధుల్నించి కాపాడుకోవచ్చు

# ఉల్లిపాయ రసంతో ఆ సమస్యల నుంచి ఉపశమనం



ఉల్లిపాయ రసంతో చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జుట్టు పెరుగుదలకు చాలా మంచిది. ఉల్లి పాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్ క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయి. ఉల్లిపాయ రసం తీసుకోవడం వల్ల వ్యాధులను నయం చేయవచ్చు.

ఉల్లిపాయర రసం కిడ్నీలో రాళ్లను కరిగిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఉల్లిపాయ రసం తాగితే కిడ్నీలో రాళ్ళ, నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

ఉల్లిపాయ రసం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంటాయి. ఉల్లిపాయలో యాంటీ అలర్జీ, యాంటీ ఆక్సిడెంట్, కార్సినోజెనిక్ లక్షణాలు ఉంటాయి.

ఉల్లిపాయల్లో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఉపయోగపడుతుంది. ఉల్లిపాయ రసం తాగడం వల్ల కీళ్ల నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. ఆవ నూనెను ఉల్లిపాయ రసంతో కలిపి మసాజ్ చేస్తే కూడా కీళ్ల నొప్పి తగ్గుముఖం పడతాయి.

దీనిని తీసుకోవడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. అలాగే జుట్టు, చర్మానికి కూడా ఉపయోగపడుతుంది. కలబంద, కొబ్బరి నూనె మిక్స్ చేసి ఉల్లిపాయ రసాన్ని జుట్టుకు రాస్తే జుట్టు రాలే సమస్య నుంచి బయటపడవచ్చు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో మరింత అభివృద్ధి ఎం.పీ. డాక్టర్ బి.వి. సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో జిల్లా అన్ని రంగాలలో మరింత ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి అధికారులను కోరారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విభిన్న రీతిలో వికేంద్రీకరణ చేయడం మూలంగా సంక్షేమ కార్యక్రమాల అమలు వేగవంతమైందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో అధికారులు ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చారన్నారు. రాజ్యాంగ వ్యవస్థకు లోబడి కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయికి వేగంగా చేరుకుంటున్నాయన్నారు. పీఎం కౌశల్ వికాస్ యోజన ద్వారా ఉపాధి కల్పన, జాతీయ గ్రామీణ ఉపాధి మిషన్, దీన దయాల్ గ్రామజ్యోతి, జలకళ, స్వచ్ఛ భారత్, మాతృత్వ వందన యోజన జననీ సురక్ష యోజన, ఆదర్శ గ్రామ యోజన మొదలైన పథకాల అమలు తీరును గూర్చి చర్చించారు. అనకాపల్లి జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నందున యువతకు అపారమైన ఉపాధి అవకాశాలు రానున్నాయని, ప్రస్తుతం ఉన్న రానున్న కర్మాగారాలను బట్టి కౌశల్ వికాస్ యోజనలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వాలన్నారు. రానున్న కాలంలో జిల్లాలో అందరికీ ఉపాధి అందించాలన్నారు. దీన దయాల్ అంత్యోదయ యువజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని, డ్వాక్రా మహిళల విజయగాథలను ప్రెస్ మీడియా ద్వారా అందరికీ తెలియజేయాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్, మాతృత్వ వందన యోజన ద్వారా జిల్లాలో 32వేల మంది గర్భిణులకు రూ 22 కోట్లు ప్రయోజనం చేకూరిందన్నారు. అదే విధంగా స్వచ్ఛభారత్ జలకళ మొదలైన పథకాల ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. పి యం ఆవాస్ యోజన లో అర్హులందరికీ ఇల్లు వస్తాయని, సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఎన్ని ఇళ్లు అయినా ఇవ్వచ్చని చెప్పారు. జిల్లాలోని అనకాపల్లి కసింకోట ఎలమంచిలి రైల్వే స్టేషన్లు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టణశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు తోడుగా కేంద్ర ప్రభుత్వ పథకాలు కూడా సమన్వయం చేసుకుంటూ జిల్లాను అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేయాలన్నారు. నిర్మాణాలను వేగంగా పూర్తి చేసినట్లయితే అవసరమైన మరిన్ని నిర్మాణాలకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. ప్రచార మాధ్యమాల ద్వారా విజయ గాథలను తెలియజేసినట్లయితే పథకాలను గూర్చి అందరికీ క్షుణ్ణంగా అర్థం అవుతుందన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి సందీప్, సిపిఓ రామారావు, ఇరిగేషన్ ఎస్ఈ వీరన్నాయుడు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ హేమంత్, డిసిహెచ్ ఎస్ శ్రావణ్ కుమార్, హౌసింగ్ పీడీ రమామణి, వ్యవసాయ శాఖ జెడి మోహన్ రావు, డి ఆర్ డి ఎ పి డి డైజీ, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం శ్రీధర్, ఎల్ డి ఎం సత్యనారాయణ, హార్టికల్చర్ ఏడి ప్రభాకర్ రావు తదితర శాఖల అధికారులు జిల్లాలోని వివిధ మండలాల ఎంపీపీలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు-డీసీఎం ఢీ.. ఒకరి మృతి, క్యాబిన్‌లో నలుగురు మహిళల నరకయాతన



వర్ధన్నపేట: వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సును డీసీఎం వాహనం ఢీ కొట్టిన ఘటనలో ఒకరు అక్కడికక్కడ మృతి చెందారు. నలుగురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో సోమవారం ఉదయం ఈ ఘటన జరిగింది.

పత్తి లోడుతో తొర్రూర్ వైపు వెళ్తున్న డీసీఎం.. ఆర్టీసీ బస్సును వెనక నుంచి వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో డీసీఎం డ్రైవర్ రాజేష్ అక్కడికక్కడే మృతి చెందారు. డీసీఎం క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన నలుగురు మహిళా కూలీలు గంట సేపు నరకయాతన అనుభవించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మహిళలను క్యాబిన్ నుంచి వెలికితీసి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 15 మంది ప్రయాణికులు ఉన్నట్లు బస్సు కండక్టర్ తెలిపారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వార్డులో "జగనన్న సురక్ష" క్యాంపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా "జగన్న సురక్ష" క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఈ రోజున విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వార్డు ఊర్వశి జంక్షన్ స్టీల్ సిటీ పబ్లిక్ స్కూల్లో "జగనన్న సురక్ష" క్యాంపు జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ శ్రీ కె.కె రాజు గారులి పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో 48వార్డు ఇంచార్జ్ నీలి రవి, APD పద్మావతి, AE అర్చన, JCS మండల కన్వీనర్ అమర్ రెడ్డి,సీనియర్ నాయకులు కర్రి రామారెడ్డి,వసంతల అప్పారావు, కె.సత్యనారాయణ రెడ్డి, గురువోజి, రాంబాబు, జాన్సన్, జాగరపు అప్పారావు, నరేష్, డి.శ్రీను, పి.పద్మా, పి.అప్పారావు, పార్వతి,గోపీ,భరత్,సీనియర్ నాయకులు ఇతర ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగివాహనం నడిపితే భారీ జరిమానా

అనకాపల్లిలో ఇటీవల మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డ ఓ వ్యక్తికి ఆల్కహాల్ రీడింగ్ తీయగా 700 నమోదైంది. ఇదే ఇప్పటివరకు దొరికిన వాహనదారుల్లో అత్యధికమని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. పట్టుబడిన వారిలో ఎక్కువగా 300 నుంచి 600 వరకు రీడింగ్ నమోదవుతుంది. కొందరు ఒంటిపై స్పృహ లేని విధంగా మద్యం తాగుతూ వాహనాలు నడుపుతున్నారు. వీరే ఎక్కువగా ప్రమాదాలకు కారణం అవుతున్నారు.

ఇటీవల అనకాపల్లిలో ఓ లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనాన్ని నడిపి నాలుగు వాహనాలను ఢీకొట్టాడు. ఇలా తరచూ జరిగే ప్రమాదాలకు మద్యం మత్తే అని గుర్తించిన పోలీసులు వీటిని అరికట్టడంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి న్యాయస్థానాలు భారీగా జరిమానా విధిస్తున్నాయి. అనకాపల్లిలో గత నెలరోజులుగా మద్యం తాగి పట్టుబడిన వాహనదారులను కోర్టులో హాజరుపర్చగా అందరికీ రూ. 10 వేల చొప్పున జరిమానా పడింది. పట్టణంలో జూన్‌లో 118 మంది మద్యంతాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. జులై 16 వరకు 61 మంది వాహనదారులు పోలీసులకు చిక్కారు. బ్రీత్ అనలైజర్ పరికరంతో వాహనదారుడిని పరీక్ష చేసి పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. 30 కంటే ఆల్కహాల్ రీడింగ్ తక్కువ ఉంటే వదిలేస్తారు. దాని కంటే ఎక్కువ ఉంటే కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తారు. ఇది వరకు ఆల్కహాల్ రీడింగ్ ఆధారంగా న్యాయమూర్తి జరిమానావిధించే వారు. రూ. 1000 నుంచి అత్యధికంగా రూ. 5 వేల వరకు జరిమానా పడేది. ఇప్పుడు రీడింగ్‌తో సంబంధం లేకుండా పట్టుబడిన వారందరికి రూ. 10 వేల జరిమానా పడుతోంది. వాహనదారుల్లో మార్పు తేవడానికే ఇలా భారీగా జరిమానాలు విధిస్తున్నారు.

కరోనా అనంతరం పోలీసులు బ్రీత్ అనలైజర్ పరీక్షలు తగ్గించారు. ఇది మందుబాబులకు బాగా కలసి వచ్చింది. మద్యం తాగి ఇష్టం వచ్చినట్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలు చేసేవారు. అనకాపల్లి పట్టణంలో మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిలో యువత ఎక్కువగా ఉంటున్నారు. గతంలో కోర్టులో హాజరు పరిస్తే జైలుశిక్ష విధించేవారు. ఇప్పుడు భారీగా జరిమానాలు విధిస్తున్నారు. మద్యం తాగి పట్టుబడితే రూ. 10 వేలు కట్టాల్సిందేనని, దీన్ని దృష్టిలో పెట్టుకోవాలంటూ అనకాపల్లిలో ట్రాఫిక్ పోలీసులు ప్రచారం చేస్తున్నారు. వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి మద్యం మత్తులో వాహనాలు నడపడం కల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు.

**మత్తులోనే ఎక్కువ ప్రమాదాలు**

మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటిని అరికట్టడంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. గత నెల నుంచి మద్యం మత్తులో వాహనాలు నడిపి పట్టుబడితే రూ. 10 వేలు జరిమానా విధిస్తున్నారు. భారీగా జరిమానాలు విధించడం వల్ల మార్పు వస్తుందని ఆశిస్తున్నాం.

## డివైడర్ పైనుంచి దూసుకెళ్లిన లారీ ముగ్గురి దుర్మరణం



శామీర్‌పేట్: హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. శామీర్‌పేట - కీసర మధ్యలో ఈ ఘటన జరిగింది.

పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఔటర్ రింగ్ రోడ్డులో ఘట్‌కేసర్ నుంచి మేడ్చల్ వైపు వెళ్తున్న ఓ లారీ అదుపు తప్పి డివైడర్ పైనుంచి దూసుకొచ్చి.. ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం, కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ సహా బొలెరో వాహనంలోని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడగా, వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అంజూయాదవ్‌పై చర్యలు తీసుకోండి



తిరుపతి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తిరుపతి చేరుకున్నారు. శ్రీకాళహస్తి సీఐ అంజూయాదవ్‌పై తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డికి ఆయన ఫిర్యాదు చేశారు. తొలుత గన్నవరం విమానాశ్రయం నుంచి రేణిగుంట చేరుకున్న ఆయన.. అక్కడి నుంచి తిరుపతికి వచ్చారు. జనసేన కార్యకర్తలతో కలిసి భారీగా ర్యాలీగా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని అక్కడ వినతిపత్రం అందజేశారు. ఇటీవల శ్రీకాళహస్తిలో జనసేన నాయకుడు కొట్టే సాయిపై సీఐ అంజూయాదవ్ చేయిచేసుకున్నారు. దీన్ని జనసైనికులు తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలోనే పవన్ తిరుపతి చేరుకుని జిల్లా ఎస్పీని కలిసి సీఐపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సొరంగం నుంచి 13 మృతదేహాలు వెలికితీత



దక్షిణ కొరియాలోని చియాంగ్జు సెంట్రల్ సిటీ వద్ద సొరంగంలో చిక్కుకుపోయిన వారి మృతదేహాలను అధికారులు వెలికితీస్తున్నారు. ఇప్పటి వరకు 13 మృతదేహాలను బయటకు తీశారు. మరో తొమ్మిది మంది ఆచూకీ తెలియడంలేదు. ఈ ప్రమాదంలో అధికారుల నిర్లక్ష్యం ఉందని స్థానిక పత్రికలు ఆరోపిస్తున్నాయి. ఈ సొరంగాన్ని వరద నీరు ముంచెత్తడానికి గంట ముందే వరద నియంత్రణ శాఖ హెచ్చరికలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అప్పుడే అధికారులు స్పందించి ఈ సొరంగం వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెబుతున్నారు.

శనివారం ఒక్క రోజే దక్షిణ కొరియా వ్యాప్తంగా 300 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వాస్తవానికి ఈ దేశంలో ఏడాదికి 1,000 ఎంఎం నుంచి 1,800 ఎంఎం వరకు వర్షపాతం నమోదవుతుంది. సగటు వర్షపాతంలో దాదాపు నాలుగో వంతు ఒక్క రోజులోనే పడటం గమనార్హం. ఫలితంగా భారీగా కొండచరియలు, మట్టి పెళ్లలు విరుచుకుపడటంతో బురదతో కూడిన వరదలు వచ్చినట్లు అంతరిక్ష చిత్రాలు వెల్లడిస్తున్నాయి. శుక్రవారం ఇక్కడి చెంగ్‌చియాంగ్ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగి ఓ రైలుపై పడ్డాయి. ఈ ఘటనలో ఓ వ్యక్తి గాయపడ్డాడు.

బుధవారం వరకు దేశంలో భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని స్థానిక వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటి వరకు కురిసిన వర్షాలకు దేశవ్యాప్తంగా 39 మంది మరణించారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మిహోవ్ నది కట్టలు తెంచుకొని చియాంగ్జు నగరంలోకి ప్రవేశించింది.

## ఆర్జిత టికెట్ల మోసం.. తితిదే ఉద్యోగి అరెస్టు

### దర్శనాల పేరుతో రూ.3.56 లక్షలు కాజేత

**తిరుపతి:** శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు ఇప్పిస్తానని మోసం చేసిన తితిదే ఉద్యోగిని అరెస్టు చేసినట్లు తిరుపతి తూర్పు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఆదివారం వెల్లడించారు. తితిదే ఆధ్వర్యంలోని ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీలో టి.అరుణ్‌కుమార్ అనే వ్యక్తి జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. కొద్ది రోజుల కిందట తిరుచానూరుకు చెందిన సి.భరత్‌కుమార్, తిరుపతికి చెందిన వి.చంద్రాచారి, కె.విజయకుమార్‌లకు శ్రీవారి ఆర్జిత సేవా, అభిషేకం టికెట్లు ఇప్పిస్తానని నమ్మించారు. వారి వద్ద నుంచి అరుణ్‌కుమార్ ఆన్‌లైన్‌లో దశల వారీగా రూ.3.56 లక్షల నగదు తీసుకున్నారు. దర్శన సేవా టికెట్లు ఇప్పించకపోవడమే కాకుండా నగదు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు తితిదే విజిలెన్స్ విభాగాన్ని ఆశ్రయించారు. దీనిపై తిరుపతి తితిదే విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ టి.మురళీకృష్ణ తిరుపతి తూర్పు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.

## టమాటా సాగుతో కోటీశ్వరులుగా మారిన ఇద్దరు రైతులు



వ్యవసాయంతో కోట్లు ఆర్జించిన రైతులు అరుదు. కానీ.. దేశవ్యాప్తంగా పెరిగిన టమాటా ధరలు.. నెల కాలంలోనే ఇద్దరు రైతులను కోటీశ్వరులను చేశాయి.

మహారాష్ట్రలోని పుణె జిల్లాకు చెందిన తుకారాం భాగోజి గాయకర్ 12 ఎకరాల్లో టమాటా సాగు చేశారు.

ఈ పంటపై సరైన అవగాహన ఉండడంతో దిగుబడి బాగా వచ్చింది. దీంతో నెల రోజుల్లోనే రూ.కోటిన్నరకు పైగా ఆదాయం సంపాదించారు. ఒక్కో పెట్టెను రూ.2,100 చొప్పున నారాయణ్‌గంజ్ మార్కెట్‌లో విక్రయించారు. శుక్రవారం ఒక్కరోజే సుమారు 900 పెట్టెలను అమ్మి రూ.18 లక్షలు సంపాదించారు.

ఛత్తీస్‌గఢ్ ధమ్‌తరీ జిల్లాలోని బీరన్ గ్రామానికి చెందిన అరుణ్ సాహూ 150 ఎకరాల్లో టమాటా సాగు చేసి.. రోజుకు 600 నుంచి 700 పెట్టెలు విక్రయించారు. రూ.కోటికి పైగా ఈ నెల కాలంలోనే సంపాదించారు. ఉన్నత విద్య చదివిన సాహూ.. వ్యవసాయంపై మక్కువతో ఈ రంగంలోకి దిగారు.

# తెలంగాణ నుంచి ఆఫ్రికాకు భారీ వాహనాల స్మగ్లింగ్

భారీ వాహనాలను అడ్డదారిలో ఆఫ్రికా దేశాలకు తరలించి అమ్మేసే ముఠాల కార్యకలాపాలు తెలంగాణలో వెలుగులోకి వస్తున్నాయి. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల రుణాలతో ఎక్స్‌కవేటర్ వంటి భారీ వాహనాలను కొంటున్న మోసగాళ్లు వాటిని ఓడల్లో విదేశాలకు తీసుకెళ్లి అక్కడ రెండింతలకు అమ్ముకుంటున్న ఉదంతాలు ఒక్కొక్కటిగా బహిర్గతమవుతున్నాయి. ఈ తతంగం వెనక భారీ నెట్‌వర్క్ ఉన్నట్లు సమాచారం. రెండేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా తెలంగాణ నుంచి 500 వరకు భారీవాహనాలు ఎగుమతి అయినట్లు తెలుస్తోంది. ఈ మోసం విలువ రూ.200-300 కోట్ల వరకు ఉంటుందనేది అంచనా. ఒక్క తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఈ తరహా మోసాలు జరిగాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ ఇచ్చిన ఫిర్యాదుతో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు రంగంలోకి దిగారు. దర్యాప్తు కొలిక్కివస్తే మనీ ల్యాండరింగ్, ఫెమా ఉల్లంఘనల్లాంటి అంశాలు బహిర్గతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**ఆపరేటర్లను ఎంచుకొని.. సిబిల్ స్కోర్లు కనిపెట్టి..**

భారీ వాహనాలను ఆఫ్రికా దేశాలకు తరలించే ముఠాలు ప్రత్యేక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. గ్రామాల్లో ఎక్స్‌కవేటర్ వంటి భారీ వాహనాలు నడిపే ఆపరేటర్లను ఎంచుకొని వారి సిబిల్ స్కోర్లు కనిపెట్టేందుకు ప్రత్యేకంగా బ్రోకర్లను నియమించుకున్నారు. ఒకవేళ సిబిల్ స్కోర్ బాగుంటే వారికి ఆశచూపి ముగ్గులోకి దించుతున్నారు. తమకు పెద్ద కాంట్రాక్టు దక్కడంతో భారీ వాహనం కొనదలుచుకున్నామని.. అయితే తమ సిబిల్ స్కోర్ తక్కువగా ఉండటంతో రుణం రావడం లేదని.. అందుకే మీ పేరుతో ఫైనాన్స్‌లో వాహనం కొంటామని చెబుతున్నారు. వాహనాన్ని మీపేరుపైనే రిజిస్ట్రేషన్ చేస్తామని.. నాలుగైదు ఈఎంఐల మొత్తాన్ని ముందుగానే ఇస్తామంటూ గాలమేస్తున్నారు. అలా ముఠాల వలలో చిక్కుతున్న ఆపరేటర్లు ఎలాగూ వాహనం తమ పేరుతోనే ఉండటంతోపాటు ఈఎంఐల పేరిట రూ.4-5 లక్షలు ముందుగానే చేతికొస్తున్నాయనే నమ్మకంతో అందుకు అంగీకరిస్తున్నారు. వారిని ముఠాలు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల వద్దకు తీసుకెళ్తున్నాయి. అక్కడ అడిగే ప్రశ్నలకు సంబంధించి ముందుగానే ఆపరేటర్లకు శిక్షణ ఇస్తుండటం గమనార్హం. అలా ఫైనాన్షియర్లకు అనుమానం రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకొంటూ రుణాలు పొందుతున్నారు.

**3-4 గంటల్లోనే జీపీఎస్ పరికరాల తొలగింపు**

వాస్తవానికి ఫైనాన్స్ రుణాలతో కొనుగోలు చేసిన భారీ వాహనాలకు షోరూంల నిర్వాహకులు జీపీఎస్ పరికరాల్ని అమరుస్తారు. అయితే దొంగలముఠాలు తొలుత వాటిని హైదరాబాద్ శివార్లలోకి తరలిస్తున్నారు. ఇందుకోసం శంషాబాద్, హయత్‌నగర్, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో అడ్డాలు ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. అలా షోరూం నుంచి తీసుకెళ్లిన 3-4 గంటల్లోనే జీపీఎస్ పరికరాల్ని తొలగిస్తున్నారు. అనంతరం బోగస్ ఇన్‌వాయిస్ సృష్టించే పనిలో నిమగ్నమవుతున్నారు. ఒరిజినల్ ఇన్‌వాయిస్‌లో 'ఫైనాన్స్ హైపోథికేషన్' ఉంటుంది కాబట్టి విదేశాలకు తరలించడం సాధ్యం కాదనే ఉద్దేశంతో ఇలా చేస్తున్నారు. అనంతరం ముంబయి, చెన్నై నౌకాశ్రయాలకు వాహనాల్ని తరలిస్తున్నారు. బోగస్ ఇన్‌వాయిస్‌లను కస్టమ్స్ అధికారులకు చూపించి ఆఫ్రికా దేశాలకు షిప్పింగ్ చేస్తున్నారు.

**ఇక్కడ రూ.60 లక్షలు.. అక్కడ రూ.1.3 కోట్లు**

ఆఫ్రికా దేశాల్లో ఈ వాహనాలకు భారీగా డిమాండ్ ఉండటంతోపాటు ఇక్కడితో పోల్చితే ధర కూడా ఎక్కువే. అక్కడ రోడ్డునిర్మాణం, మైనింగ్ కార్యకలాపాల్లో ఎక్కువగా వీటిని వినియోగిస్తుంటారు. ఇక్కడ సుమారు రూ.55-60 లక్షలు పలికే ఎక్స్‌కవేటర్లు.. అక్కడ ఏకంగా రూ.1.3 కోట్ల వరకు పలుకుతున్నాయి. షోరూంలలో డౌన్‌పేమెంట్లు, జీఎస్టీ, బోగస్ ఇన్‌వాయిస్‌ల తయారీ, షిప్‌మెంట్.. తదితర పనుల కోసం అయ్యే ఖర్చులు పోను ఒక్కో వాహనంపై ముఠాలకు రూ.20-30 లక్షల వరకు మిగులుతున్నట్లు తెలుస్తోంది. అందుకే ముఠాలు ఈ అడ్డదారిని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. అక్కడికి తరలించిన అనంతరం ఒప్పందాలు చేసుకొని అక్కడి గుత్తేదార్లకు విక్రయిస్తున్నారు. తర్వాత విదేశీ కరెన్సీని హవాలా రూపంలో దిగుమతి చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ భారీ మోసాలకు పాల్పడుతున్న ముఠాల సూత్రధారులెవరు.. రాజకీయ నేతల ప్రమేయముందా.. షోరూం నిర్వాహకులు, కస్టమ్స్ వర్గాల ప్రమేయముందా.. అనేది దర్యాప్తు క్రమంలో తేలాల్సి ఉంది.

## జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో తక్కువ ధరలకు బియ్యం కందిపప్పు అమ్మకాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు అనకాపల్లిలో రైస్ అండ్ డాల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బండి గాడి వీధిలో కొప్పాక శ్రీనివాసరావు దుకాణం వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి బియ్యం, కందిపప్పు ధరలు తగ్గించి జిల్లా డీఎస్ఓ కె వి ఎల్ ఎల్ మూర్తి అమ్మకాలను ప్రారంభించారు. ప్రస్తుతం కేజీ కందిపప్పు కిలో 145ఉండగా 137 రూపాయలకు, బియ్యము కిలో 52 ఉండగా 46 తక్కువ ధరలకే అమ్మకాలు ప్రారంభించారు. 10 కేజీలు బియ్యం 46 రూపాయలకి అమ్మ కాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైస్ అండ్ డాల్ ప్రెసిడెంట్ బొడ్డేడ శంకర్రావు, కార్యదర్శి గుండా సాయి గోపాల్, కోశాధికారి బి రామకృష్ణ, సంఘ సభ్యులు శ్రీధరాల పేర్రాజు, డివి రమణ, బచ్చు రాంబాబు, బచ్చు వీరభద్ర ప్రకాష్ రావు,కే నూకరాజు, కడిమిశెట్టి అచ్యుత రామారావు, బుద్ధ నాగేశ్వరరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పురాణ గ్రంథాల ప్రకారం భగవంతుడి ఆరాధనలో నిషేధించబడినవి ఏమిటో చూద్దాం

1. తులసిని వినాయకుడికి సమర్పించద్దు.
2. ఏ దేవతకూ దూర్వాపత్రం వద్దు.
3. తిలకంలో విష్ణుమూర్తికి అక్షతలు వద్దు.
4. ఒకే పూజాస్థలంలో 2 శంఖాలు వద్దు.
5. గుడిలో 3 గణేశ విగ్రహాలను ఉంచద్దు.
6. తలుపు దగ్గర Shoes, Chappals తలకిందలుగా ఉంచద్దు.
7. భగవంతుడ్ని దర్శించుకుని తిరిగొచ్చేటప్పుడు గంట మోగించరాదు.
8. ఒక చేతితో హారతి తీసుకోరాదు.
9. బ్రాహ్మణుడు ఆసనం లేకుండా కూర్చోరాదు.
10. తల్లికి తప్ప ఏ స్త్రీ కి కూడా నమస్కరించడం నిషేధం.
11. దక్షిణయివ్వలేనప్పుడు జ్యోతిష్యుడ్ని కలవద్దు.
12. ఇంట్లో పూజకోసం బొటనవేలు కంటే పెద్ద శివలింగాన్ని ఉంచద్దు.
13. తులసిచెట్టులో శివలింగం ఉండరాదు.
14. గర్భిణీ స్త్రీ శివలింగాన్ని తాకరాదు.
15. కుటుంబంలో సూతకముంటే, పూజా విగ్రహాలను తాకరాదు.
16. శివలింగం నుండి ప్రవహించే నీటిని దాటరాదు.
17. ఒక చేత్తో నమస్కరించద్దు.
18. చరణామృతం తీసుకునేటప్పుడు, ఒక్క చుక్క కూడా కిందపడకుండా కుడిచేతి కిం ద రుమాలు ఉంచాలి. చరణామృతం తా గిన తర్వాత తలపై చేతులు తుడచద్దు, కానీ, కళ్లపై రాసుకోండి. గాయత్రి మన తల పై నివసిస్తుంది. కనుక ఎంగిలి చేతితో కలుషితం చేయరాదు.
19. పెళ్లికాని ఆడపిల్లల పాదాలు పెద్దలు తాకడం పాపం.
20. తాగుబోతులు భైరవుడు కాకుండా వేరే దేవాలయాల్లోకి ప్రవేశించడం నిషేధం.
21. ఆలయంలోకి ప్రవేశించేటప్పుడు ముందుగా కుడిపాదం, బైటకెళ్లేటప్పుడు ఎడమ పాదం ఉంచాలి.
22. పగిలిన శబ్దం వచ్చేంత బిగ్గరగా గంటను మోగించరాదు.
23. గుడికెళ్లడానికి ఒక జత బట్టలు విడిగా ఉంచుకోండి.
24. దేవాలయం మీ యింటికి చాలా దగ్గర్లో ఉంటే కనుక పాదరక్షలు లేకుండా నడిచెళ్ళండి.
25. గుడిలో కళ్లు తెరిచి దేవుడి దర్శనం చేసుకోండి.
26. ఆరతి తీసుకున్న తర్వాత తప్పకుండా చేతులు కడుక్కోవాలి.

## ఆడపిల్లలు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి : ప్రముఖ సినీ నటుడు సుమన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ జన్మదినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన నిజ శోటొకాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన డి ఆర్ కే కప్ సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మార్షల్ ఆర్ట్స్ , సినీనటుడు సుమన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా పిల్లలలో మానసిక శారీరక ఉల్లాసం కలిగి ఆరోగ్యవంతులుగా ఎదిగి చదువులలో ఉద్యోగాలలో రాణించగలుగుతారని అన్నారు. ముఖ్యంగా నేటి పోటీ ప్రపంచంలో ఆడపిల్లలు విద్యాభ్యాసం తరువాత దూర ప్రాంతాలకు ఉద్యోగ అవకాశాల కోసం వెళ్తున్నారని కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్పించడం ద్వారా వారి తల్లిదండ్రులు ధైర్యంగా ఉండవచ్చని ఎటువంటి పరిస్థితిని అయినా వారు ఆత్మస్థైర్యంతో ఎదుర్కొనగలరని అన్నారు. భవిష్యత్తులో కూడా కరాటే పోటీలు ఏర్పాటు చేసి పిల్లల్లో మార్షల్ ఆర్ట్స్ పట్ల అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్ర రావు మాట్లాడుతూ సినీ పరిశ్రమలో మార్షల్ ఆర్ట్స్ లో పేరు ప్రఖ్యాతలు గడించిన సుమన్ మన అనకాపల్లి కి విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొనడం ద్వారా అనకాపల్లి యొక్క పేరు ఇతర రాష్ట్రాలకు కూడా తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు రత్నాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులకు చిన్న వయసు నుంచే కరాటే వంటి క్రీడలను ప్రోత్సహిస్తే వారిలో ఒక క్రమశిక్షణ అలవాడి జీవితంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే పోటీల్లో గెలుపొందిన, ప్రథమ ద్వితీయ స్థానాలు గెలుపొందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ ని దాడి రత్నాకర్, అసోసియేషన్ సభ్యులు సాలువ, గజమాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కర్, పీలా లక్ష్మి సౌజన్య, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి సిలపర శెట్టి బాబి, కరాటే అసోసియేషన్ ప్రతినిధులు ఎస్ పి యం డి నాయుడు, వి. రవీంద్ర కుమార్ ,టి ఈశ్వరరావు, కే శివ, హేమంత్, కిషోర్ కుమార్ కరాటే క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో నూకాంబిక అమ్మవారు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం ఆఖరి సందర్భంగా శాఖాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ నూకాంబిక దేవస్థానం, ప్రముఖ వ్యాపారస్తులు మల్ల జగ్గప్పారావు సహకారంతో అమ్మవారి మూలవిరాట్‌ను శాకాంబరిగా అలంకరించారు. ఈ సంద ర్భంగా ఆలయ మండపంలో మళ్ల జగ్గప్పా రావు, మోహిని దంపతులు తమ కుమార్తె భవిష్య తులాభారం నిర్వహించారు.

ఈ తులాభారంలో టమోటాలు, బెల్లం దిమ్మలు, పంచదార, ఒక్కొక్కటి 51 కేజీలు చొప్పున ఆలయ అర్చకులు తులాభారం నిర్వహించారు. వీటితోపాటు డ్రై ఫ్రూట్స్ జీడిపప్పు, కిస్మిస్ లు కూడా దేవాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన నూకాంబిక అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే తులాభారం కార్యక్రమంను భక్తులు తిలకించారు.

# కథల మేస్త్రీ.... రావి శాస్త్రి

అతని కలం సమాజంలోని అసమానతలకు ఎలు గెత్తి చాటింది. అతని గళం దిక్కూ మొక్కూ లేని ధీనజనుల పక్షాన నిలిచింది. రచయితగా, న్యాయవాదిగా, సాహితీవేత్తగా, సామాజిక కర్తగా అతని అడుగు జాడలు, అక్షర యాత్రలు పేదల కోసం, అణగారిన అభాగ్యుల కోసమే పరితపించాయి. అతనే రా.వి.శాస్త్రిగా ప్రసిద్ధికెక్కిన రాచకొండ విశ్వనాథ శాస్త్రి. తన కథలు, నవలలు, కోర్టుల వాదనల్లో నిరంతరం సామాన్యుని మాన్యుని చేసేందుకే ప్రయత్నించి ప్రజల మేస్త్రిగా నిలిచారు రావిశాస్త్రి. 1922 జులై 30న శ్రీకాకుళంలో జన్మించిన ఈయన బాల్యమంతా అనకాపల్లి దరి తుమ్మపాలలో గడిచింది. అక్కడ నుంచే తన రచనా వ్యాసంగానికి శ్రీకారం చుట్టారు. తెలుగు కథకు కొత్త జీవితాన్ని, నవ్య కథకు నూతన మార్గాన్ని, దీన, హీన జనావళికి సాహితీ జీవాన్ని ప్రసాదించిన మహామనిషి రాచకొండ.

**న్యాయవాదిగా కేరీర్ ప్రారంభం:**

విశాఖలో ఎవిఎన్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి తత్వ శాస్త్రంలో ఆనర్స్ డిగ్రీ చేసి తర్వాత 1942లో మద్రాస్ లా కళాశాల నుంచి న్యాయశాస్త్రంలో పట్టాను పొందారు. కొన్నాళ్లు అక్కడే ప్రముఖ లాయర్ తాతా శ్రీరామమూర్తి వద్ద ప్రాక్టీస్ చేసి 1950 తర్వాత పూర్తిగా విశాఖకు వచ్చేశారు. తుది శ్వాస విడిచే వరకూ న్యాయవాదిగా పేదల కన్నీళ్లు తుడిచేందుకు పాటుపడ్డారు. క్రిమినల్ లాయర్ గా పేరొంది రాజకీయ ఖైదీలు, అట్టడుగు వర్గాల పక్షాన నిలిచారు.

**ఉత్తరాంధ్ర మాండలికానికి విశిష్టత :**

తను రచనలతో ఉత్తరాంధ్ర మాండలిక విశిష్టతను వ్యాప్తి చేశారు. రావిశాస్త్రి తన వద్దకు వచ్చే క్లయింట్లు, అణగారిన వర్గాలు, పేదల జీవితాలనే తన కథా వస్తువులుగా చేసుకొని తెలుగు భాషా, సాహితీ రంగాన ఉత్తరాంధ్రకు సముచిత స్థానం కల్పించారు. బడుగు వర్గాల బాధలకు వకాల్తా పుచ్చుకొని ఎన్నో సృజనాత్మక, కవితాత్మక రచనలు చేశారు. రావిశాస్త్రి కలం నుంచి జాలువారిన 'అల్పజీవి' కథ తెలుగు సాహితీ రంగాన ఒక కలికితురాయి అని చెప్పవచ్చు. తెలుగు సాహిత్యంలో బుచ్చిరాజు తర్వాత ఏక వాక్య విన్యాస శిల్పం చేసిన రచయిత ఈయనే. దానికి చక్కని ఉదహారణే అల్పజీవి నవల.

**రచనలన్నీ ప్రజల పక్షమే:**

రావిశాస్త్రి చేసిన రచనలన్నీ ప్రజలు పక్షంగానే నిలిచాయి. కీర్తి కండువాల కోసమో, పదవుల కోసమో, సన్మానాల కోసమో, ఎవరినో మెప్పించేందుకో తాను రచనలు చేయలేదు. 1961లో రాసిన 'ఆరు సారాయి కథలు' తెలుగు కథాసాహిత్యంలో ఒక ఆణిముత్యమే. 1962-64 మధ్యలో 'రుక్కులు' పేరుతో విభిన్న కథలను వెలువరించారు. 'రత్తాలు రాంబాబు' నవలను రాశారు. రాజు-మనిషి, ఖాకీ కథలు, సొమ్ములు పోనాయండి, మూడు కథలు బంగారం, విషాదం, కలకంఠి, గోవులొస్తున్నాయి జాగ్రత్త, నిజం, తిరస్కృతి తదితర 300 వరకు కథలు, నవలలు, సాహితీ రచనలు చేశారు. 1975లో దేశ అత్యవసర పరిస్థితిలో ఏడాదిన్నర పాటు జైలు జీవితం గడిపారు. ఆయన కలం నుంచి చివరిగా 'ఇల్లు' అనే నవల వెలువడింది.

**బహుపాత్ర ధారి:**

రచయితగా, న్యాయవాదిగానే కాకుండా రావిశాస్త్రి బహుముఖ పాత్రలను పోషించారు. విప్లవ రచయితల సంఘం ఆవిర్భావంలో కీలకంగా వ్యవహరించి దానికి ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 'విశాఖ' అనే ద్వైమాసక సాహితీ పత్రికను ఇక్కడ నుంచి కొన్నాళ్లు నడిపారు. అదే విధంగా 'ఈనాడు' దినపత్రికలో డాల్ఫిన్ డైరీ పేరుతో ప్రత్యేక శీర్షిక నిర్వహించారు. విశాఖ జిల్లా పౌరహక్కుల బాధ్యతలు కొన్నాళు చేపట్టారు. ఫుట్ బాల్ క్లబ్ కు అధ్యక్షుడిగా వ్యవహరించారు. అటు గురజాడ, ఇటు శ్రీశ్రీల కవితాత్మలు కలగలిపిన తెలుగు చెకోవోగా గుర్తింపబడ్డారు. రావిశాస్త్రిలోని రచనలు వ్యక్తిలోని అమానుషత్వానికి, సంఘంలోని అరాచకత్వానికి గల సంఘర్షణలను చూపించాయి. అంతేకాకుండా, రావిశాస్త్రి తెలుగు కథను వీధిలోకి తీసుకొచ్చేరు. సౌభాగ్య వంతుల స్థానంలో సాదాసీదా మనుషులకు సాహిత్యంలో స్థానం కల్పించారు. అల్పజీవులనూ, అధోజగత్ సహోదరులనూ సాహిత్యం నిండా నింపుకొచ్చేరు. వారి పలుకుబళ్లనూ, సామెతలనూ, యాసనూ, నుడికారాన్ని తెలుగు వచనానికి అందించి తెలుగు కథా సాహిత్యానికి మునుపెన్నడూ లేని జవజీవాలను కలిగించేరు. కథ, నవల, నాటకం, వ్యాసం అన్ని ప్రక్రియల్లోనూ రచనలు చేసి, సమాజంలో అన్ని విధాలా నష్టపోతున్న కష్టజీవికి కొండంత అండగా నిలిచారు రావి శాస్త్రి.


**కళాప్రపూర్ణ తిరస్కరణ:**

తనకు నచ్చని అంశాలపై రావిశాస్త్రి రాజీపడే వారు కాదు. విరసంతో విభేదించి దాన్ని నుంచి బయటపడ్డారు. 1996లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఇచ్చిన పురస్కారాన్ని వారికే తిరిగి పంపించేశారు. తాను చదివిన ఆంధ్రాయూనివర్శిటీ ప్రకటించిన "కళాప్రపూర్ణ" బిరుదుని తిరస్కరించి తనకు అంత స్థాయిలేదని ప్రకటించారు. తనకు నచ్చని ఆలోచనలకు తన జీవితాన్ని ఎన్నడూ దాసోహం చేయలేదు రావిశాస్త్రి. కలం కొరడాను, గళం వాదనను ఝుళిపించిన ఆయన తన అద్భుతమైన రచనాశైలితో తెలుగు సాహితీరంగాన చెరగని ముద్ర వేశారు. 1993 నవంబరు 10వ తేదీన విశాఖపట్నంలో తుదిశ్వాస విడిశారు. మానవ సామాజిక సంబంధాల్లోని వ్యత్యాసాలను ఎలుగెత్తి చాటిన రావిశాస్త్రి సమాజం, సాహిత్యం ఉన్నంత వరకు ప్రజల మనస్సుల్లో చిరంజీవేనని చెప్పవచ్చు.

**డా.జి.లీలావర ప్రసాదరావు,**
**అక్రిడేటెడ్ ఫ్రీ లాన్సర్.**

# నిస్వార్థ నేత దక్షిణ భారత గాంధీ కామరాజ్ నాడార్





కుమారస్వామి కామరాజ్ నాడార్ 1903 జూలై 15వ తేదీన తమిళనాడులోని విరుధ్ నగర్ లో కల్లుగీత కులంలో జన్మించారు. ఆయన పూర్తి పేరు కుమారస్వామి కామరాజ్ నాడార్ అయినప్పటికీ కే.కామరాజ్ గానే సుప్రసిద్ధులయిన అయనకు ఆరు సంవత్సరాల వయసులోనే ఆయన తండ్రి మరణించారు.

తల్లికి సహాయం చేయడానికి ఆయన పాఠశాల విద్య ప్రారంభ దశలోనే వదిలేశారు. ఆరోజుల్లో తమిళనాట కల్లుగీత కులాలవారిని అంటరాని జాతిగా చూసేవారు.అలాంటి రోజుల్లో తనకులానికి గుడి, బడి, సామాజిక హోదా కోసం కామరాజ్ నాడార్ శక్తికొద్ది ఉద్యమాలు నడిపాడు. అనతి కాలంలోనే కల్లుగీత, ఇతర అణగారిన కులాల నాయకుడిగా ఎదిగాడు. ఇదే సమయంలో తనగురువు కాంగ్రెస్ నేత సత్యమూర్తితో కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రమంతటా తిరగడం ద్వారా మంచి అనుభవం, ప్రజాధారణ కలిగిన వ్యక్తిగా రూపొందాడు. అనంతర కాలంలో తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 1931 లో ఎన్నికయ్యారు. కాంగ్రెస్‌లో గొప్ప శక్తిగా ఎదిగిన



ఆయన జాతీయోద్యమంలో పాల్గొనడం ప్రారంభించారు. జలియన్వాలా బాగ్ మారణకాండ అనంతరం భారతజాతి విముక్తి కోసం పోరాడాలని ఆయన సంకల్పించుకున్నారు. ఈ సంఘటన తర్వాత ఆయన మహాత్మాగాంధీని మదురైలో కలవటం జరిగింది.

ఆ కలయిక తర్వాత కామరాజ్ జీవితమే మారిపోయింది. మహాత్మాగాంధీ సహాయ నిరాకరణోద్యమానికి పిలుపు ఇచ్చినప్పుడు దానికి విశృత ప్రచారం చేయడం కోసం ఆయన గ్రామ గ్రామానికి తిరిగారు. జాతీయ ఉద్యమం కోసం ఆయన నిధులు సమీకరించి సమావేశాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.1930 లో ఉప్పు సత్యాగ్రహంలో కూడా పాల్గొని ఆయన జైలుకు వెళ్లారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో కామరాజ్ మొత్తం ఆరుసార్లు జైలుకి వెళ్లి 8 సంవత్సరాలకు పైనే జైలు జీవితాన్ని గడపటం జరిగింది . అప్పటి మద్రాస్ గవర్నర్ సర్ ఆర్థర్ హోప్ రెండవ ప్రపంచ యుద్ధం కోసం నిధులు సమీకరించడాన్నివ్యతిరేకిస్తూ ఆయన తీవ్రంగా ప్రచారం చేశారు.

1942లో కామరాజ్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశానికి కామరాజ్ హాజరయ్యారు. బ్రిటిష్ పాలకులు దేశాన్ని వదలి వెళ్ళాలంటూ ఇచ్చిన పిలుపు "క్విట్ ఇండియా" ఉద్యమ సందేశాన్ని ప్రజల్లోవ్యాపింపచేసిన ఆ మహానేత భారత రాజ్యాంగ సభ సభ్యుడుగా ఉన్నారు.

1954లో ఆయన తమిళనాడు ముఖ్యమంత్రి గా పదవిని అలంకరించి మంచి పరిపాలన దక్షునిగా ప్రసిద్ధి చెందారు.అయన తొమ్మిది సంవత్సరాల పాటు తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించారు.ఇందుకు 1937 లో తొలిసారి శాసనసభకి విరుధునగర్ నుండి ఎన్నికయ్యారు. మరోసారి గుడియాత్తం అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ఎంపికయ్యారు. అయన కాలంలో తమిళనాడు రాష్ట్రంలో అనేక సంస్కరణలు, సంక్షేమ పథకాలు తెచ్చిన గొప్ప ప్రజానేతగా తమిళ ప్రజల మనస్సులో నిలిచిపోయారు. ఆతరువాత అయన జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి తొలిసారిగా పార్లమెంటుకి విరుధునగర్ నుండి తరువాత నాగర్ కోయిల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఈ నిస్వార్థ స్వాతంత్ర్య యోధుడు, కె.కామరాజ్ ప్రాతినిద్యం వహించారు. తొలి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రు కి అత్యంత సన్నిహితునిగా వుండే కామరాజ్ నెహ్రు మరణం తరువాత 1964 లో లాల్ బహదూర్ శాస్త్రి ని, 1066 లో శ్రీమతి ఇందిరా గాంధిని ప్రధానమంత్రులుగా చెయ్యటంలో కామరాజ్ నిర్వహించిన పాత్ర అత్యంత కీలకం అని చెప్పాలి.

కాంగ్రెస్ పార్టీని క్లిష్ట సమస్యల నుండి తప్పించి పునః ప్రాణం పోసిన నేతకూడా ఆయనే అనే సత్యం ఎవరు కాదనలేనిది. ఇలా అనేక క్లిష్ట సమయాల్లో పెద్దగా విద్యావేత్తకాకున్నా జీవతానుభావాలు నేర్పిన పాఠాలతో తన యావత్ జీవితం, అవివాహితునిగానే ఉండి స్వాతంత్ర్య సముపార్జనకు, జాతీయాభివృద్ధికి, సామాజిక సాధికారతకు అంకితం చేసిన మహానేత. అందుకే ఆయనను దక్షిణ గాంధీ అని, నల్లగాంధీ అని ముద్దుగా పిలిచేవారు.

అసలు అయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడే విద్య, ఆరోగ్య సంరక్షణ, మహిళా సాధికారత రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యం అయన ముందు చూపుకు దేశ ప్రజలను రాజకీయ నేతలను ఎల్లప్పుడూ స్ఫూర్తివంతం చేస్తూనే ఉంటుంది. జాతికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1976లో మరణానంతరం ఆయనకు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రధానం చేసి గౌరవించింది.

భారత స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొని ఎనలేని సేవలందించినఅయన దయా గుణం గల పాలకుడుగా ఆయన ప్రసిద్ధి పొందారు. ఆయన పేదరిక నిర్మూలనకు, సగటు మానవుల కష్టాలు తీర్చేందుకు కష్టించి పని చేశారు. ఆరోగ్యం, విద్య రంగాలను మెరుగు పరచడంపై దృష్టి పెట్టారు. ముఖ్యమంత్రిగానే ఆయన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి, విద్యాభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు.

రాష్ట్రవ్యాప్తంగా కొత్త పాఠశాలలు వేల సంఖ్యలో తెరవడంతో పాటు, పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రారంభించారు. దీంతో పాటుగా ఆయన తమిళనాడు రాష్ట్రంలో పలు రిజర్వాయర్లు నిర్మించారు. ఇలా ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఎనలేని సేవలందించిన గొప్ప నిస్వార్థ మానత్వం మూర్తీభవించిన ప్రజానేత.చివరకు 1975 అక్టోబర్ 2 వ తేదీన అయన తన 72 వ ఏట అప్పటి మద్రాస్ (ఇప్పుడు చెన్నై ) లో కన్ను మూశారు .అయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 1976లో మరణానంతరం భారత ప్రభుత్వం ఆయనకు "భారతరత్న" అవార్డు ప్రదానం చేసి తనవంతు భాధ్యత నెరవేర్చింది.అలాగే ఆయన స్మారకార్థం ఒక తపాలా స్టాంపును కూడా విడుదల చేసింది. నాటి ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి తన చేతులమీదుగా లోక్ సభ లాబీకి వెలుపలి ప్రవేశ ద్వారం వద్ద 1998 జూలై 15వ తేదీన కామరాజ్ కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అయన తమిళ నాడుకే కాక యావత్ భారత్ దేశం గర్వించే నిస్వార్థ ప్రజానాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా దక్షణ గాంధీ గాను,నల్ల గాంధీ గా ఎల్లప్పుడూ నిలిచిపోతారు.



చలాది పూర్ణచంద్ర రావు
9491545699

# సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను చిన్నాభిన్నం చేయొద్దు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో సజావుగా నడుస్తున్న సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను చిన్నాభిన్నం చేయ వద్దని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎటువంటి అవినీతికి తావు లేకుండా నేరుగా ఇళ్లకు అందజేస్తున్న ఈ వ్యవస్థ గొప్పతనాన్ని గుర్తించాలని అన్నారు. స్థానిక 83 వార్డు వుడ్ పేటలో కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మీ రమేష్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి లబ్ధి పత్రాలను అందజేశారు. స్థానికులు వీధి దీపాలు, కాలువల సమస్యలు మంత్రి దృష్టికి తీసుకురాగా వాటిని సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాగా రైల్వే స్టేషన్ నాయుళ్ల వీధి విస్తరణకు సంబంధించి స్థానికులు మంత్రి అమర్నాధుని కలిసి తమ ఇబ్బందులను తెలియజేశారు. ప్రస్తుతం 60 అడుగుల రోడ్డుగా ఉన్న నాయుళ్ళ వీధిని 100 అడుగుల రోడ్డుగా విస్తరించాలని వి.ఎం.ఆర్.డి.ఏ నిర్ణయించింది. దీనిపై స్థానికులు మాట్లాడుతూఈ రోడ్డు విస్తరణకు బదులు ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి అమర్నాథ్ రోడ్ల విస్తరణ జరగకపోతే పట్టణ అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఏదేమైనాఈ విషయం సంబంధిత అధికారులతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అలాగే మెయిన్ రోడ్లమీద బస్సులు పార్క్ చేయటం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా, వెంటనే బస్సులకు సంబంధించిన వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని, ఇకపై బస్సులు రోడ్లమీద నిలపకుండా చర్యలు తీసుకోవాలని అమర్నాథ్ అధికారులు ఆదేశించారు. పట్టణంలో ఉన్న బంజారాలు మంత్రి అమర్నాధుని కలిసి తమకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పించవలసిందిగా కోరారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులు పిలిచి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సచివాలయ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా ఇంటికే అందుతున్నాయని, అంతేకాకుండా, ప్రజల కష్టసుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాలంటీర్లు ఆయా కుటుంబ సభ్యులలో ఒకరిగా సహాయం అందిస్తున్నారని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా మన రాష్ట్రంలో పటిష్టమైన సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేస్తే. దానిని దెబ్బతీసేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ కుట్ర పండుతున్నాయని, దీనిని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాలంటీర్లు లేదా సచివాలయ సిబ్బంది ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి వాటిని దుర్వినియోగం చేస్తున్నారంటూ చేస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వాలంటీర్లను నమ్ముకుని అనేకమంది వృద్ధులు ఉన్నారని, కుటుంబ సభ్యులు వారిని పట్టించుకోకపోతే వాలంటీర్లే వాళ్ళని ఆదుకుంటున్నారని ఇంత మంచి వ్యవస్థను కూలగొట్టాలనుకోవడం మంచిది కాదని మంత్రి హితవు పలికారు.

# అకాడమీకి మహిళా కోచ్‌ను నియమించాలి



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నింజాస్ అకాడమీకి మహిళా కోచ్‌ను నియమించాలని నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో ఏఒ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నింజాస్ అకాడమీ వ్యవస్థాపకులు అబ్బు గత 25 సంవత్సరాల క్రితం క్రీడాస్ఫూర్తితో ప్రారంభించారన్నారు. ప్రతీ సంవత్సరం బాక్సింగ్, కరాటే, వుషు, టైక్వాండో వంటి క్రీడల్లో సుమారు 100 మందికి తర్ఫీదు ఇస్తుందన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అనేక స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించడం జరిగిందన్నారు. అలాగే పోలీసు డిపార్టుమెంట్, రైల్వేలో ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. నర్సీపట్నంకు క్రీడల పరంగా అత్యంత కీర్తి ప్రతిష్టలను నింజాస్ అకాడమీ తీసుకువస్తుందన్నారు. అయితే అకాడమీకి మహిళా కోచ్‌ను నియమించాల్సిన అవసరం ఉందని, సంస్థలో శిక్షణ పొందుతున్న వారు 90 శాతం మంది ఆడపిల్లలేనని, మహిళా కోచ్ అయితే ఆడపిల్లలకు సౌకర్యవంతంగా ఉంటుందని తల్లిదండ్రులు భావిస్తున్నారన్నారు. కావున నింజాస్ అకాడమీకి మహిళా కోచ్ నియామించాలని ప్రభుత్వానికి(శాప్ వారికి), డిఎస్ఎ వారికి) తెలియజేయాలని కోరారు.

# పిల్లలు పుట్టలేదని దంపతుల ఆత్మహత్యా యత్నం

## 6 రోజులు పోరాడి మృతి



పిల్లలు పుట్టలేదని దంపతుల ఆత్మహత్యా యత్నం చేసి.. గత ఆరు రోజులుగా మృత్యువుతో పోరాడి ఇద్దరు మృతి చెందారు. వివాహమై 5 సంవత్సరాలు గడుస్తున్నా పిల్లలు పుట్టడం లేదన్న మనస్థాపంతో గడ్డి మందు తాగి దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లాలో చోటు చేసుకుంది..దంపతులు ఇద్దరు 6 రోజులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో నర్సాపూర్ మండలం హైమద్ నగర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మణ్ (31), రాణి (24) ఇద్దరికి పెళ్లి జరిగి ఐదు సంవత్సరాలు అవుతుంది కానీ ఇప్పటికీ పిల్లలు కాలేదు అనే బాధ వారిని తీవ్రంగా కలిచివేసింది.. ఆరు రోజుల క్రితం ఇంట్లోనే గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు%దీంతో కుటుంబ సభ్యులు ముందుగా హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వేరే ఆసుపత్రికి తరలించారు..ఇలా ఆరు రోజులు చికిత్స పొందుతూ, నిన్న రాత్రి 11 గంటలకు భర్త లక్ష్మణ్ మృతిచెందగా..నేడు తెల్లవారు జామున ఆరు గంటలకు భార్య రాణి మృతి చెందింది..లక్ష్మణ్ గత కొన్ని సంవత్సరాలుగా బొంతపల్లి లోని డ్రగ్స్ కంపెనీలో ప్రైవేట్ ఎంప్లాయ్ గా పని చేస్తున్నాడు..ఇలా ఇద్దరు ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది..మరో వైపు దీని పై పోలీసులు కేస్ నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# జగన్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చే బాధ్యత ప్రజలదే





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరిస్తే.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విస్తృత స్థాయిలో అభివృద్ధిని చేపట్టిందని అందుకే తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత ప్రజలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామంలో ఎంపీపీ గొర్లె సూరిబాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను పత్రాలను కేవలం ఒకటి, రెండు రోజుల్లోనే ఎటువంటి రుసుము వసూలు చేయకుండా అందిస్తున్నామని, గత ప్రభుత్వాలలో కాళ్లు అరిగేలా కార్యాలయాలు చుట్టూ తిరిగి ఫీజులు చెల్లించినా ధ్రువపత్రాలు చేతికందేవికావని ఆయన చెప్పారు. గోపాలపురం గ్రామంలోఎనిమిది వందల గడపలు ఉండగా, అందులో 616 ఇళ్లలో గృహసారథులు వాలంటీర్లు సర్వేలు నిర్వహించి తొమ్మిది వందల మందికి టోకెన్లు ఇచ్చారని, ఇందులో 440 మందికి ఈరోజే ధ్రువపత్రాలు అందజేస్తున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.

ఇదిలా ఉండగా గోపాలపురం గ్రామంలో కమ్యూనిటీ హాలు, సచివాలయం, హాస్పిటల్, రైతు భరోసా కేంద్రం, రోడ్లు, కాలువలు తన హయాంలోనే నిర్మించామని అమర్నాథ్ పేర్కొన్నారు. గతంలో ఈ నియోజకవర్గంలో నుంచి గెలిచినవారు ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో 195 మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేసామని, ఇంకా అర్హులైన వారికి మరో మూడు నెలల్లో ఇళ్ల మంజూరు చేస్తామని మంత్రి తెలియజేశారు. కాగా గోపాలపురం గ్రామంలో బెల్ట్ షాపులు తొలగించాలని చాలామంది మహిళలు తనను కోరారని, మహిళల విజ్ఞప్తి మేరకు వాటిని త్వరలోనే తొలగిస్తామని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు. ప్రజలు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా చూస్తున్నారని. ఇంటింటికి అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలో తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, వచ్చే ఎన్నికల్లో తనను, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి అమర్నాథ్ కోరారు.

పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ నియోజకవర్గంలోని 70 శాతానికి పైగా ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తిచేసి, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నారని, వాటిని ఒకటొకటిగా పరిష్కరిస్తూ వస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే అమర్నాథ్ను తిరిగి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ అమర్నాథ్ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనకాపల్లి నియోజకవర్గ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో ఈ నియోజకవర్గంలో కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, గత ప్రభుత్వ నాయకులను ఇక్కడ ప్రజలు నోరు తెరిచి తమ సమస్యలు చెప్పుకున్నా వినిపించుకున్న దాఖలాలు లేవని, ఇప్పుడు అడిగిన వెంటనే పనులు చేసి చూపిస్తున్న గుడివాడ అమర్నాథ్ ను తిరిగి గెలిపించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని సూరిబాబు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచులు ఎంపిటిసి వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సీతారామకళ్యాణం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామాయణ ప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాములకు కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీ హర్ష ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాములకు స్నపనము, పంచామృతాభిషేకాలు గావించారు. అనంతరం వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎన్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, అచ్యుతాపురం కామకోటి శుక్లయజుర్వేదం వేదపాఠశాల ఇన్‌ఛార్జ్ లక్ష్మీ కన్నతల్లి, వేంకట కృష్ణ సంపత్, వేద పాఠశాల విద్యార్థులు, వేంకటపతిరాజు, అప్పలరాజు, భక్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టంకు చెందిన తుమ్మలపల్లి వీరవెంకట సత్యనారాయణ అనే వ్యక్తికి ఊపిరితిత్తులు పాడవటం వల్ల మార్పిడి కొరకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ చేతుల మీదుగా సోమవారం సత్యనారాయణ కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.10లక్షల చెక్కును అందజేశారు.

# సామాజిక భవన నిర్మాణానికి విరాళం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** అగ్నివన్నీ కుల క్షత్రియ సంక్షేమ సంఘం నిర్మిస్తున్న భవన నిర్మాణానికి మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ రూ.1లక్ష విరాళం అందజేశారు. తనవంతు బాధ్యతగా ఈ విరాళం అందజేసినట్లు మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియ జాతిలో పుట్టడం తన అదృష్టమని, జాతి అభ్యున్నతికి నిరంతరం పాటు పడతానని ఆయన తెలిపారు. సుదీర్ఘకాలంగా రాష్ట్ర అగ్ని వన్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా విశేష సేవలను అందిస్తూ, జాతి పురోగతికి ఎనలేని కృషిచేసిన బర్రి ప్రసాదు నేతృత్వంలో విజయవాడలో నిర్మించతలపెట్టిన రాష్ట్ర అగ్ని వన్నీ కుల క్షత్రియ సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి తన వంతు బాధ్యతగా రూ.1లక్ష చెక్కును మల్లాడి కృష్ణారావు,రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,ఆంధ్రప్రదేశ్ బిసి ఫెడరేషన్ సభ్యుల చేతుల మీదుగా రాష్ట్ర అగ్ని వన్నీ కుల క్షత్రియ అధ్యక్షులు బర్రి ప్రసాద్ కు అందజేసినట్లు మల్లాడి తెలిపారు.

# భూ రీ సర్వే రాళ్లు వేయడం లో తప్పులా



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో సమగ్ర భూ రీ సర్వే రాళ్ల వేయడంలో అనేక తప్పు తడకలు దొర్లుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు పరువులు ఆరోపిస్తున్నారు. మరి ముఖ్యంగా గ్రామాలలో ఆర్ అండ్ బి రోడ్లు ప్రక్కన, చెరువులు, కాలువలు, గ్రామ కంటాలు, గెడ్డ పోరంబోకులు, స్మశానాలు, పాఠశాలలు, ప్రభుత్వ స్థలాలు, మొదలగు పబ్లిక్ ఇన్స్టిట్యూషన్లో నిక్కచ్చిగా స్టోన్స్ వేయటం లేదన్న ఆరోపణలు చాలా విరివిగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే నాడు నేడు అన్న ప్రకారం చూస్తే నాడు రికార్డులో పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ తాలూకా హద్దులు మేరకే నేడు కూడా వేయవలసి ఉండగా ఆదిశగా అధికారులు నోచుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆక్రమణలకు చెరువులు, గెడ్డ పోరంబోకులు, స్మశానాలు, కాలువలు ఆక్రమణలకు గురి కాగా మిగిలి ఉన్న దానిని మాత్రమే హద్దుగా చూపిస్తున్నారు. ఇది ఎంతవరకు కరెక్ట్ కాదని అందరి భావన. ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నవో ఆ స్థాయిలోనే రాళ్లు పాతినప్పుడు రీ సర్వే ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. అటువంటప్పుడు పూర్వపు ఆక్రమణ ఎక్కడ తొలగించినట్లు అని భావిస్తున్నారు ఎక్కడ చూసినా పలువురు రైతులు, పబ్లిక్ స్థలాలు లో వేసిన రాళ్లు అన్ని తప్పుతడకలగానే ఉన్నట్లు భావిస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్లు ప్రక్కనే రాళ్లు పాతిన సంఘటనలు కూడా మండలంలో అనేకమైనవి ఉన్నాయి .ఆర్ అండ్ బి రోడ్లుకి ఇరువైపులా రికార్డు ప్రకారం మార్జిన్ వదిలి రాళ్లు వేయవలసి ఉండగా ఆ దిశగా ఎక్కడ అడుగులు పడలేదు. ఆర్ అండ్ బి రోడ్లు ప్రక్కనే వేసిన పరిస్థితులు ఉన్నాయి. అలాగే గెడ్డ పోరంబోకు భూములకు పూర్వం చాలా విస్తీర్ణం ఉన్నప్పటికీ ఇప్పుడు అది చూపకుండా ప్రస్తుతం ఉన్న దానినే చూపడం పలు విమర్శలకు దారితీస్తుంది . పాత రికార్డు ప్రకారం ఎక్కడైతే హద్దులు ఉన్నాయో అక్కడ వెయ్యకపోవడం వలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందాగా ఉన్నట్లు అనిపిస్తుందని పలువురు భావిస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ సర్వే నిర్వహిస్తూ ఉన్నప్పటికీ అధికారులు మాత్రం అనుభవం లేని సర్వేయర్ల చేత పనులు చేయించడంతో తప్పుతడకలు దొర్లుతున్నట్లు పలువురు భావిస్తున్నారు. పూర్వం రెవిన్యూ రికార్డులు ప్రకారం ఒక రైతుకు 58 సెంట్లు భూమి ఉంటే ప్రస్తుత సర్వేలో 50 సెంట్లు చూపిస్తే మిగిలిన 8 సెంట్లు ఎక్కడ ఉన్నట్లు ఏమైనట్లు ఎవరి వద్ద ఉన్నది తెలియక పోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం తాలూకా ఉద్దేశం ఎంతో ప్రతిష్టాత్మకమైనదైనప్పటికీ దానికి అధికారులు పూర్తిస్థాయిలో పక్క ప్రణాళిక ద్వారా వెళ్లకపోవడం దీనికి నిదర్శనమని అంటున్నారు. ఎక్కడ చూసినా ఆర్ అండ్ బి రోడ్లు ప్రక్కనే వేయడం ,చెరువుల గట్లపైన వేయడం జరుగు తుంది. ఏదైనా ఒక చెరువు తాలూక మొదట రికార్డు ప్రకారం చెరువులు విస్తీర్ణం ఎంత ,ఇప్పుడు ఉన్నది ఎంత మిగిలినది ఎక్కడ ఆక్రమణకు గురైంది అన్నది స్పష్టంగా లేకపోవడం మరీ దారుణం అన్నారు. ఇలా అనేక రకాల తప్పుతడకలు దొర్లుతున్నాయన్నారు . ఇప్పటికైనా అధికారులు ఈ విషయమై పబ్లిక్ ఇన్స్టిట్యూషన్ పైన మాత్రం పక్కా నాటి రికార్డు ప్రకారం పక్కాగా స్టోన్స్ వేసి ఆక్రమణలను వెంటనే తొలగించి ఆయా గ్రామపంచాయతీలకు అప్పగించాలని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

# స్వయం సహాయక సంఘాలకి మొక్కలు పంపిణి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో ప్రతి ఇంటి వద్ద ,పెరట్లలో పండ్ల మొక్కలను నాటుకోవాలని ఎంపీపీ పైలరాజు అన్నారు. ఈ సందర్భంగా వెలుగు కార్యాలయం వద్ద సోమవారం ఎంపీపీ చేతుల మీదుగా స్వయం సహాయక సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మండలానికి 5,402 పండ్ల మొక్కలను నాటాలన్న లక్ష్యంతో ఈ మొక్కలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. వీటిని 28 గ్రామపంచాయతీలలో ప్రతి స్వయం సహాయక సంఘానికి మూడు మొక్కలు చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. కొబ్బరి ,మామిడి, జామ ,సపోటా, స్వీట్ ఆరెంజ్ ,నిమ్మ, చింత, తదితర 5,402 మొక్కలను కడియం నుంచి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. వీటివలన పండ్లు, మరియు పర్యావరణ పరిరక్షణకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం తిలక్, కవగుంట సర్పంచ్ దాసరి వరహాలు, గుమ్మాలపాడు సర్పంచ్ బంటు సన్యాసినాయుడు, కేబిపీ అగ్రహారం సర్పంచ్ కలిగిరి ప్రసాద్, కొమిర సర్పంచ్ గొర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 23న బీసీల కొత్తపార్టీ





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బోడె రామచంద్ర యాదవ్ నేతృత్వంలో కొత్తగా ఏర్పాటు కాబోతున్న ప్రజాసింహగర్జన బీసీల పార్టీ బడుగు జీవుల బాగుకోసం, అన్నదాతల భరోసా కోసం, ఆడపడుచుల భద్రతకోసం యువతకు భవిత కోసం, అరాచక పాలనపై పోరు, దోపిడీ నేతలపై తిరుగుబాటు, రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కొత్తగా ఏర్పడిన పార్టీ ప్రజాసింహగర్జన జూలై 23న గుంటూరు, విజయవాడల మధ్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా గ్రాండ్‌గా లాంచింగ్ కాబోతున్న పార్టీని బలోపేతం చేయాలని నమ్మి అప్పలరాజు నేతృత్వంలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలంతా ఏకతాటిపై రావాలని నమ్మి అప్పలరాజు కోరారు.

# సమత కళాశాలలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమత ఎన్.ఎస్.ఎస్ మరియు గీతం దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నటువంటి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ వైద్య శిబిరం ద్వారా విద్యార్థులకు ఎవరికైనా దంత లోపాలు ఉంటే సరిచేసుకోవాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర గారు, మరియు డాక్టర్ నవీన్ గారు. (గీతం హాస్పిటల్) , కళాశాల ఎన్.ఎస్.ఎస్ పీ.ఓ లుడాక్టర్ బి. రాజేష్ కుమార్, జి .రామకృష్ణ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం అర్జీలకు ఈ కేవైసీ పూర్తి చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు సంతృప్తికర పరిష్కార అనంతరం అర్జీదారులతో మాట్లాడి వారి యొక్క స్పందన తెలుసుకొని కేవైసీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జగనన్నకు చెబుదాం( స్పందన) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిటీషనర్లకు సంతృప్తికర పరిష్కారం చూపించాలని, సమస్య పరిష్కరించిన అర్జీదారులను వ్యక్తిగతంగా కలిసి స్పందన తీసుకోవాలని, వారిని వ్యక్తిగతంగా కలిసినట్లుగా ఈకేవైసీ చేయాలని తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచేందుకు మండల స్థాయి అధికారులు పది శాతం అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి ఈకేవైసీ చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 544 ఈకేవైసీ లు పెండింగ్ లో ఉన్నాయని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి, సమీక్ష సమావేశాలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, అనుమతి లేకుండా గైర్హాజరైన, క్రింది స్థాయి సిబ్బందిని పంపించినా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 314 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాస మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పోలీస్ అధికారులు , మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోటెత్తిన ఎర్ర నీరు.. వలకు చిక్కిన మొదటి పులస



మాంసాహార ప్రియు లు అత్యంత ఇష్టంగా తినే పులసల సీజన్ యానాంలో మొద లైంది. యానాంలోని గోదావరికి ఎర్ర నీరు పొటెత్త డంతో మొదటి పులస చేప లభ్యమైంది. కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో గోదావరి నదిపై చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులకు రెండు కేజీలు ఉన్న మొట్టమొదటి పులస వలకి చిక్కింది.

సీఫుడ్ ప్రియులకు చేపలను అత్యంత ఇష్టంగా తింటారు. చేపల్లో రారాజు పులస. గోదావరికి వరద పోటెత్తుతూ ఎర్ర నీరు వస్తే చాలు గోదావరి జిల్లా వాసులు పులసల కోసం ఎదురుచూస్తారు.

మార్కెట్ లో చేపల విక్రయించే తల్లి కూతుర్లు నాటి పార్వతి, ఆకుల సత్యవతి లు ఈ పులసను రూ. 13000 కి వేలంపాటలో అత్యధిక ధరకు దక్కించుకున్నారు. అనంతరం ఆ పులస చేపను భీమవరానికి చెందిన వ్యక్తికీ రూ. 15 వేలకు పులస చేపను విక్రయించారు.

ఈ సంవత్సరం వరద గోదారి లేటుగా రావడంతో పులస జాడ తగ్గింది. ఇంకా చెప్పాలంటే పులస ఆలస్యంగా వలకు చిక్కింది. పులస ప్రియులు పులసల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.

# అమెరికాలో పిడుగుల అలజడి.. 2,600 విమానాల రద్దు



అమెరికాలో పిడుగులతో కూడిన వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. దీని కారణంగా దాదాపు 2,600 విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతోపాటు మరో 8,000 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముఖ్యంగా దేశంలోని ఈశ్యాన్య ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొన్నట్లు స్థానిక పత్రికలు పేర్కొన్నాయి. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ సమాచారం ప్రకారం.. ఈశ్యాన్య ప్రాంతంలో 1,320 విమాన సర్వీసులు రద్దు కాగా.. వాటిల్లో 350 న్యూజెర్సీలోని న్యూఆర్క్ లిబర్టీ అంతర్జాతీయ విమానాశ్రయంలోనే ఉన్నాయి. దీంతోపాటు జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్ట్, లా గార్డియన్ ఎయిర్ పోర్టుల్లో పలు సర్వీసులు రద్దు చేశారు. జేఎఫ్‌కే విమానాశ్రయంలో 318 రద్దు కాగా.. 426 సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇక లా గార్డియన్‌లో 270 సర్వీసులు రద్దుకాగా.. 292 ఆలస్యంగా ప్రయాణిస్తున్నాయి.

చాలా విమానయాన సంస్థలు అడ్వైజరీలను ట్విటర్‌లో పోస్టు చేశాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు.. మరోసారి విమాన సమయాలను, వాతావరణ పరిస్థితులను చెక్ చేసుకోవాలని సూచించాయి. ఈశాన్య అమెరికా ప్రాంతంలో భారీ వర్షాలు పడుతుండటంతో పలు చోట్ల వరదలొస్తున్నాయి.

**కుతకుతలాడుతున్న ప్రపంచం**

న్యూయార్క్, న్యూజెర్సీ, కనెటికట్, పెన్సిల్వేనియా, మాస్సాచుసెట్స్, వెర్మొంట్ ప్రాంతాల్లో ఇప్పటికే అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా మెరుపు వరదలు సంభవించే అవకాశం ఉందని నేషనల్ వెదర్ సర్వీస్ పేర్కొంది. ఇక కనెటికట్, మస్సాచుసెట్స్, న్యూహాంప్‌షైర్, న్యూయార్క్, రోడే దీవిలో టోర్నడో వచ్చే ప్రమాదం ఉందని కూడా హెచ్చరికలు జారీ అయ్యాయి.

మరోవైపు అమెరికాలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో మాత్రం ఎండలు దంచి కొడుతున్నాయి. ఆదివారం రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వార్తలొస్తున్నాయి. ఆదివారం కాలిఫోర్నియాలోని డెత్‌వ్యాలీలో ఏకంగా 52 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ భూమిపై అత్యంత వేడిగా ఉండే ప్రదేశాల్లో డెత్‌వ్యాలీ కూడా ఒకటి. కాలిఫోర్నియా నుంచి టెక్సాస్‌దాకా శక్తిమంతమైన వేడి గాలులు వీస్తున్నాయని అమెరికా జాతీయ వాతావరణ సంస్థ వెల్లడించింది. సాధారణంకంటే 10 నుంచి 20 డిగ్రీల ఫారన్‌హీట్ అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. ఆరిజోనా రాష్ట్రంలో పగటి సమయం అధికంగా ఉంటోంది. రాజధాని ఫీనిక్స్‌లో వరుసగా 16 రోజులపాటు 109 డిగ్రీల ఫారన్‌హీట్ (43 డిగ్రీల సెల్సియస్) కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.


## దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్

విశాఖపట్నం మరియు హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న బల్క్‌డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు, శారీరక ధారుఢ్యం మరియు మంచి ఆరోగ్యం గల అభ్యర్థులు కావలెను.

**2021 TO 2023 PASSED CANDIDATES**

| Job Title | Qualification | Age | Stipend (P.M) |
|---|---|---|---|
| Trainee Supervisor / Graduate Apprentice | B.Sc. Chemistry | 21-25 yrs | Rs.18,000/- |
| | B.Pharmacy B.Tech (Chemical) | 21-25 yrs | Rs.20,000/- |
| | M.Sc. (Organic Chemistry/ Analytical Chemistry | 21-25 yrs | Rs.22,000/- |
| | M. Pharmacy (QA & RA) | 21-25 yrs | Rs.24,000/- |


గమనిక : పైన తెలిపిన కోర్సులు పూర్తి చేసిన మరియు ఆఖరి సంవత్సరము చివరి సెమిస్టర్ చదువుతున్న అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈ క్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు షిఫ్ట్‌లలో పనిచేయవలసి ఉంటుంది.

| | |
|---|---|
| 18-07-2023 | SIR C R REDDY AUTONOMOUS (PG SEMINAR HALL) Beside APSRTC Bus Complex, Eluru |
| 19-07-2023 | SHRI VISHNU COLLEGE OF PHARMACY BHIMAVARAM |
| 20-07-2023 | SRI ASNM GOVT COLLEGE Near Fire Station, PALAKOLLU |

**INTERVIEW TIME : 9:00 AM TO 2:00 PM**

సదుపాయాలు : 1) బ్యాచ్‌లర్స్‌కు ఉచిత వసతి 2) ఉచిత యూనిఫాం 3) అర్హులైన వారికి PF, ESI ఇవ్వబడును. 4) భోజన ఖర్చులో రాయితీ


# రష్యాను ముప్పుతిప్పలు పెడుతున్న కిల్లర్ డ్రోన్లు



ఉక్రెయిన్ అమ్ములపొదిలోని పడవ డ్రోన్లు రష్యాను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నాయి. తాజాగా క్రిమియాను రష్యా ప్రధాన భూభాగంతో కలిపే కెర్చ్ వంతెన వద్ద సోమవారం తెల్లవారుజామున భారీ పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు చనిపోగా.. వంతెన పాక్షికంగా కూలిపోయింది. ఇప్పటికే గతేడాది ఓ సారి ఈ వంతెనపై భారీ దాడి జరగడంతో రష్యా ఇక్కడ భద్రతను గణనీయంగా పెంచింది. అయినా.. దీనిపై తాజాగా దాడి జరిగింది. పేలుడు తీవ్రతకు వంతెనలోని ఓ వైపు భాగం కుంగిపోయింది. ఫలితంగా ఇక్కడ రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు.

**కెర్చ్ వంతెనపై ఉక్రెయిన్ కన్ను..**

రష్యా 2014లో ఉక్రెయిన్ నుంచి క్రిమియాను ఆక్రమించుకొంది. దీనిని తమ ప్రధాన భూభాగంతో కలిపేందుకు భారీ వ్యయంతో కెర్చ్ వంతెన నిర్మించింది. ఫలితంగా రష్యా దళాలు అక్కడకు చేరుకోవడానికి మార్గం సుగమం అయింది. 2022లో ఉక్రెయిన్ ప్రధాన భూభాగంపై రష్యా దాడులు మొదలు పెట్టింది. నాటి నుంచి కీవ్ బలగాల దృష్టి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన కెర్చ్ వంతెనపై ఉంది. ఉక్రెయిన్ భవిష్యత్తులో క్రిమియాను తిరిగి స్వాధీనం చేసుకోవాలటే.. ఈ వంతెనను దెబ్బతీయడం చాలా ముఖ్యం. ఎందుకంటే క్రిమియాలో దళాలు మోహరించడానికి మాస్కోకు పెద్దగా ప్రత్యామ్నాయ మార్గాలు లేవు. కొన్ని రోజులపాటు ఈ వంతెన నిరుపయోగంగా మారినా.. కీవ్ దళాలకు బాగా కలిసివస్తుంది.

ఇటీవల కాలంలో ఉక్రెయిన్ దళాలు ఎదురుదాడుల తీవ్రతను పెంచుతున్నాయి. ఎదురుదాడులు మొదలుపెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు రష్యా దళాల నుంచి 210 చదరపు కిలోమీటర్లను కీవ్ సేనలు స్వాధీనం చేసుకొన్నట్లు 'ది ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ వార్' లెక్కలు చెబుతున్నాయి.

**రంగంలోకి బోట్ డ్రోన్లు..**

ఉక్రెయిన్ వద్ద ఉన్న మారిటైం అన్‌మ్యాన్డ్ సర్ఫేస్ వెస్సల్స్ (యూఎస్‌వీ)లపై రష్యా నౌకాదళంలో ఆందోళన వ్యక్తం అవుతోంది. క్రిమియాలోని రష్యా నౌకాదళ స్థావరం ఉన్న సెవస్తపోల్‌పై ఈ రకం బోట్లు తరచూ దాడులు చేస్తున్నాయి. గతేడాది అక్టోబర్‌లో తొలిసారి ఏడు సముద్ర డ్రోన్లు రష్యా దళాలపై దాడికి దిగాయి. 5.5 మీటర్ల పొడవు, టన్ను బరువు, 60 గంటలపాటు 400 కిలోమీటర్ల దూరం ప్రయాణించే సామర్థ్యం వీటికి ఉంది. వీటిల్లో 200 కిలోల పేలుడు పదార్థాలను కూడా అమర్చవచ్చు. ఇవి అత్యధికంగా గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలవు. చిన్న ఆకారంలో.. చురుగ్గా కదిలే ఈ బోట్లు ఇటీవల కాలంలో తరచూ రష్యా నౌకలపై దాడులు చేస్తున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 24న ఇటువంటి ఓ బోటును రష్యా దళాలు పేల్చేశాయి. అంతకు నెల రోజుల ముందు కూడా ఇటువంటి దాడి జరిగింది. ఉక్రెయిన్ దళాలు వీటి వినియోగంపై కచ్చితమైన శిక్షణ పొంది ఉంటాయని రష్యా అనుమానిస్తోంది. తాజాగా కెర్చ్ వంతెనపై జరిగిన దాడిలో కూడా ఇటువంటి బోట్లను వాడినట్లు రష్యా యాంటీ టెర్రరిస్టు కమిటీ వెల్లడించింది. ఉక్రెయిన్ స్పెషల్ సర్వీస్ దళాలు ఈ దాడిని చేశాయని పేర్కొంది.

**అమెరికా, బ్రిటన్‌ల సహకారంపై రష్యా అనుమానాలు..**

కెర్చ్ వంతెన పేలుళ్ల వెనుక ఉక్రెయిన్ దళాలతోపాటు.. బ్రిటన్, అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీల హస్తం కూడా ఉన్నట్లు క్రెమ్లిన్ అనుమానిస్తోంది. దీనిపై రష్యా విదేశాంగశాఖ ప్రతినిధి మారియా జకరోవా మాట్లాడుతూ బ్రిటన్, అమెరికా నిఘా సంస్థలు కీవ్‌కు సాయం చేశాయని ఆరోపించారు. మరోవైపు ఈ దాడిలో తమ దళాల పాత్రపై ఉక్రెయిన్ నర్మగర్భ వాఖ్యలు చేసింది. సోమవారం ఉదయం ఆ దేశ సెక్యూరిటీ సర్వీసెస్ ఓ లేఖను విడుదల చేసింది. విజయం తర్వాత పేలుళ్లకు సంబంధించిన అన్ని వివరాలను వెల్లడిస్తామని పేర్కొంది. "పుతిన్ నియంతృత్వ పాలనకు చిహ్నంగా నిలిచిన ఓ నిర్మాణం మన సైనిక శక్తిని తట్టుకోలేకపోవడాన్ని ఆసక్తిగా చూస్తున్నాం" అని ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రతినిధి ఆర్టెం ఓ వార్తా సంస్థ వద్ద పేర్కొ.న్నారు. గత కొంత కాలంగా రష్యా భూభాగంపై జరుగుతున్న దాడుల్లో తమ పాత్ర ఉన్నట్లు ఉక్రెయిన్ పరోక్షంగా సంకేతాలు ఇవ్వడం సర్వసాధారణమైంది. ఇక ఉక్రెయిన్ అధ్యక్షుడు జలెన్‌స్కీ ఈ వంతెనపై దాడికి స్పందిస్తూ.. "రష్యా నరమేధానికి సహకరించే ఏ అక్రమ కట్టడమైనా స్వల్పకాలమే ఉంటుంది" అని ట్విటర్‌లో వ్యాఖ్యానించారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

**దిగులు చెందకండి.**

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385.